RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :301 గురువారం, ఫిబ్రవరి 26, 2026, పేజీలు -20 వెల :5/-

## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్ లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు - మిగతా2లో

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

### మీడియా అకాడమీ చైర్మన్ పదవీకాలం పొడిగింపు




తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మీడియా అకాడమీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కె. శ్రీనివాస్ రెడ్డి పదవీకాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ ఇవాళ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2024, ఫిబ్రవరి 26న రెండేళ్ల కాలానికి గాను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కె. శ్రీనివాస్ రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. కాగా, జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న విశేష కృషిని ప్రభుత్వం గుర్తించి ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, ఆయన మరో రెండేళ్ల పాటు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగనున్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మరియు ఇతర సంక్షేమ పథకాల అమలులో శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించనున్నారు.

# తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమ య్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. - మిగతా2లో




## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారు ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ - మిగతా2లో

## ఇజ్రాయిల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని

### రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ




తెలంగాణ పత్రిక ప్రతినిధి : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండురోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీ కి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెత న్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు యావత్ ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. - మిగతా2లో

### గతం కన్నా దృఢంగా అమెరికా

## ఆర్థిక వృద్ధి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : అమెరికా గతంలో కన్నా దృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది అమెరికాకు స్వర్ణయుగం అని ఆయన వెల్లడించారు. మంగళవారం స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఇది చారిత్రాత్మక కాలంగా అభివర్ణించారు. - మిగతా2లో



## యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు

### కేంద్రం చర్యను తప్పపట్టిన ప్రియాంక

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్ లో కాంగ్రెస్ యువ నేతలు భారత్– అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ చొక్కాలు విప్పి నిరసన తెలిపారు. సమ్మిట్‌లో నిరసన చేసిన కాంగ్రెస్ - మిగతా2లో



## స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

### కడియం, దానంల పై తుది విచారణ




## ఇంటర్ పరీక్షకు 17 నిముషాలు ఆలస్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురు చూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో - మిగతా2లో



## సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు


### అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక - మిగతా2లో

## ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం

### బిష్ణోయ్ లీగల్ టీమ్ పై కాల్పులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: దేశ రాజధానిలో మరోసారి గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు - మిగతా2లో

## కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

### పసిపాప కుటుంబానికి కెటిఆర్ పరామర్శ






## రాష్ట్రంలో అదుపు తప్పిన శాంతి భద్రతలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ చంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ - మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. తాజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

నయన మనోహరంగా స్వామివారు అలంకార సేవ పై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని ఈ సందర్భంగా అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రలు, వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు. రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తర మాడవీధుల్లో ప్రత్యేకమైన కల్యాణ వేదికను సిద్ధం చేశారు. వీవీఐపీ, వీఐపీ, ఇతర భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించే విధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండపైన పలు ప్రాంతాల్లో ఎల్ ఈ డీ స్క్రీన్లను ఉంచారు. ఈ సేవలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఆలయ భవానీ శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్‌శర్మ, ప్రధానార్చకులు కాందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ పర్యటనకు బయలు దేరిన ప్రధాని

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ రాకను ప్రకటిస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు. ఈ రెండు రోజుల్లో ప్రధాని మోదీ అనేక ముఖ్యమైన రక్షణ, వ్యూహాత్మక అంశాలపై చర్చిస్తారు. తన పర్యటనలో మొదటి రోజు (బుధవారం) మోదీ.. నెతన్యాహుతో ప్రైవేట్ విందులో పాల్గొంటారు. అనంతరం ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇరుదేశాల స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌నకు మోదీ పర్యటన ముందడుగుగా నిలుస్తుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాల పై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాల పై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.

## యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు

-మొదటిపేజీ తరువాయి

సమ్మిట్‌లో నిరసన చేసిన కాంగ్రెస్ నేతల్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు సిగ్గుచేటని ఆమె ధ్వజమెత్తారు. 'సత్యం కోసం, శాంతియుత, అహింసాయుత ప్రతిఘటన మనం గర్వించదగిన వారసత్వం. ఇది మహాత్మాగాంధీ, లక్షలాది మంది భారతీయుల పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చింది. ప్రపంచ ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ప్రయోజనాలతో రాజీపడిన ప్రధానికి, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం పెంచడం 1.4 బిలియన్ల భారతీయుల ప్రయోజ నాలకు మంచిది. ప్రజల గొంతును పెంచినందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న చర్య తీవ్రంగా ఖండించదగినది. సిగ్గుచేటైన విషయం. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ యొక్క నిర్భయ సైనికులకు దృఢంగా అండగా నిలుస్తుంది ' అని ఆమె బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పేర్కొన్నారు. చేశారు. అని ప్రియాంక ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఎఐ సదస్సులో షర్ట్ విప్పి నిరసన తెలిపిన ఘటనకు కీలక సూత్రధారిగా భావించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరు భాను చిబ్‌ను మంగళవారం అరెస్టు చేశారు. ఉదరు భానుతోపాటు మరో ఆరుగురు కాంగ్రెస్ కార్యకర్తల్ని అరెస్టు చేసి వారి పై అల్లర్లకు పాల్పడినట్లు పోలీసులు అభియోగాలు మోపారు.

## రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతి భద్రతలు

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్ లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

# గతం కన్నా ధృడంగా అమెరికా ఆర్థిక వృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచ స్థాయిలో అమెరికా మెరుగుపడిందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల వరకు అమెరికా సాదాసీదాగా ఉండేదని.. కానీ ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్ర భాగాన నిలిచిందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం.. ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను పురుషుల హాకీ ఒలింపిక్స్ విజేత కానర్ హెల్లెబ్యూక్‌కు ప్రదానం చేయనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత తొమ్మిది మాసాల్లో అమెరికాలోకి ప్రవేశించిన అక్రమ వలసదారులు శాతం సున్నాకు చేరిందని పేర్కొన్నారు. 2028లో ఒలింపిక్స్‌కు అమెరికా వేదిక కానుందని ప్రకటించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పౌరుల సంక్షేమానికే తమ తొలి ప్రాధాన్యమన్నారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్‌తో అమెరికన్లకు ఉపశమనం కలిగిందన్నారు. అలాగే సరిహద్దు భద్రత, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పూర్తిగా నిరోధించామని ట్రంప్ చెప్పారు. దేశంలోని ఆర్థిక అంశాలను సైతం ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. గ్యాస్ ధరలు తగ్గించామని.. ఆ తర్వాత అంటే.. మూడు నెలల్లో యూఎస్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుందన్నారు. తమ కొత్త స్నేహితుడు, భాగస్వామి అయిన వెనిజులా నుంచి 80మిలియన్ బ్యారెళ్ల చమురును తీసుకున్నామని ఆయన వివరించారు. ఇదంతా ఆ దేశ నాయకుడు నికోలస్ మదురోను పదవీచ్యుతుడిని చేసిన నాటినుంచి నేటివరకు ఇది చోటు చేసుకుందన్నారు. దాంతో ఆమెరికా చమురు ఉత్పత్తి రోజుకు 60 వేల బ్యారెళ్ల మేర పెరిగిందని సోదాహరణగా విపులీకరించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో చేసిన ప్రతిజ్ఞ.. డ్రిల్, బేబీ, డ్రిల్‌ను ట్రంప్ ఉటంకించారు. వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ హిల్‌లో ఉభయసభలను ఉద్దేశించి ఆయన అతి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సుమారు గంటా 50 నిమిషాల పాటు ట్రంప్ మాట్లాడారు. తన ప్రసంగాల్లో ఇదే అతిసుదీర్ఘమైందిగా రికార్డుకెక్కింది. 2000 సంవత్సరంలో అప్పటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ అత్యధికంగా 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఇప్పుడు ఆ రికార్డును ట్రంప్ బ్రేక్ చేశారు. గత ఏడాది మార్చిలో కూడా ట్రంప్ సుమారు 100 నిమిషాల పాటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన విషయం తెలిసిందే. ట్రంప్ తన ప్రసంగంలో ఎక్కువగా ఆర్థిక ఎజెండా గురించి ప్రస్తావించారు. ఇక ఇరాన్ అంశంలో వార్నింగ్ ఇచ్చారు. వాస్తవానికి ఆ సమస్యను దౌత్యం ద్వారా పరిష్కరించేందుకు ఇష్టపడుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. కానీ అణ్వాయుధాలను సమీకరిస్తున్న ఇరాన్ వైఖరిని మాత్రం ట్రంప్ ఖండించారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ విరమించుకోవాలన్నారు. అమెరికాను తాకే క్షిపణులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. కానీ దీని పై ఆయన తన ప్రసంగంలో ఎటువంటి ఆధారాలను బయటపెట్టలేదు. యురోప్‌కు ప్రమాదంగా మారే కొన్ని మిస్సైల్స్‌ను ఇప్పటికే ఇరాన్ డెవలప్ చేసిందన్నారు.

# స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

# ఇంటర్ పరీక్షకు 17 నిముషాలు ఆలస్యం

-మొదటిపేజీ తరువాయి

తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి–బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.

# కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

-మొదటిపేజీ తరువాయి

నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన ఘటనలో దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కెటిఆర్ పరామర్శించారు. తమకు న్యాయం చేయాలని చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. బాధిత కుటుంబం ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకి వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారాయన. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఘోరాతి ఘోరమైన మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా చిన్నారిని హత్యచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలి పెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు.

## సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

-మొదటిపేజీ తరువాయి

సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అదదె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

## ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం

-మొదటిపేజీ తరువాయి

ఈ ఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరఫున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా లీగల్ టీమ్ వాహనం పై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది గ్యాంగ్ వార్‌లో భాగమా లేక లాయర్లను భయపెట్టడానికి చేసిన ప్రయత్నమా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. కాగా, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికే అనేక హై-ప్రొఫైల్ హత్యలు, బెదిరింపుల కేసుల్లో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని లీగల్ టీమ్‌పై దాడి జరగడం సంచలనంగా మారింది.

## అగ్రకులాల అహంకారానికి బలి అయిన పసిపాప హత్య కేసులోని దోషులను పబ్లిక్‌గా ఉరి తీయాలి

కామారెడ్డి ,ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మర గ్రామంలో జరిగిన ఘటనకు నిరసనగా కామారెడ్డి జిల్లా లో అధ్యక్షులు మహమ్మద్ తాహెర్ ప్రధాన కార్యదర్శి బొక్కల సంతోషి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాహెర్ మాట్లాడుతూ కుమ్మర గ్రామంలో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. అగ్రకులాల అహంకారానికి బలి అయిన పసిపాప హత్య కేసులోని దోషులను పబ్లిక్ గా ఉరి తీయాలి అని బాధితులకు తక్షణ న్యాయం చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరపాలని,ప్రభుత్వం బాధితులకు వెంటనే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము మరియు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. బీసీల రక్షణ కోసం బీసీ అట్రాసిటీ చట్టం తేవాలని అన్నారు.న్యాయం జరిగే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ బాధితుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణ అధ్యక్షుడు సామల




వెంకటేశం వర్కింగ్ ప్రెసిడెంట్ సిబ్బది రమేష్ ఉప అధ్యక్షులు కల్లం రాజు రైతు విభాగా అధ్యక్షులు సింగారపు సిద్దయ్య వడ్లూరు వార్డ్ అధ్యక్షులు శ్రీనవాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. బుధవారం రాజం పేట మండలం కొండాపూర్‌లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న సంబంధిత గ్రామాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనుల తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంటిని నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా లబ్ధిదారులకు గృహప్రవేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం లభ్యమయ్యేలా చూడాలని సంబంధిత అధికారుల కు సూచించారు. కలెక్టర్ వెంట పిడి



హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

– అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక

జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు వచ్చే నెల (మార్చి) 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించ నున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.ఆయా పరిధిలో ఉన్న మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ డీఓలు పరీక్ష కేంద్రాలను ముందస్తుగా పరిశీలించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే



ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు.సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, డీటీఓ నవీన్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏర్పాటు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 25

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పాస్టర్ విజయ్ కుమార్ సేవ మందిరంలో దమ్మపేట మండల దైవ సేవకుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సమావేశానికి పాస్టర్ అబ్రహం అధ్యక్షత వహించి సభను నడిపించారు ఈ సభలో పాస్టర్ క్రాంతి కుమార్ సేవకు ఉద్దేశించి వాక్య సందేశాన్ని అందించారు ఆ తరువాత కమిటీ బలోపేతం కొరకు దైవ సేవకులు అయినవారు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది దమ్మపేట సేవకుల కమిటీలో ఎలాంటి వర్గ బేధాలు ఉండకూడదని యేసు క్రీస్తులో మనమందరం ఒక్కటే అని కలిసికట్టుగా మనమందరం బలముగా ఉండాలని ఎన్నిక కాబడిన వారు చాలా బాధ్యతగా పనిచేయాలని తెలియపరిచారు దమ్మపేట మండలం అన్ని మండలాలకు ఆదర్శప్రాయంగా ఉండాలని దీనిని ఎవ్వరూ పాడు చేయవద్దని పాడు చేసిన వారిని దేవుడు చూసుకుంటాడని దేవుని మీదే ఆధారపడాలని ఇలాంటి వాటికి తావు ఇవ్వకుండా మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళదామని నిర్ణయించారు ఆ తరువాత దమ్మపేట మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీకి ప్రెసిడెంట్ పదవి కొదువుగా ఉన్నందున చీటీ పద్ధతి ప్రకారం పాస్టర్ టి జేమ్స్ గారిని దేవుని సముఖములో దేవుని నిర్ణయం చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది ఆ తరువాత మండలంలోని దైవ సేవకులు అందరూ కలిసి ఆలోచన చేసి ఈ కమిటీ ముందుకు వెళ్లడానికి వర్గ భేదాలు



మనసు భేదాలు రాకుండా అందరిని కలిసికట్టుగా కలుపుకొని కొనసాగడానికి ఒక ఐదుగురు పెద్దల కమిటీ అవసరమని నిర్ణయించారు వారు ఎవరనగా 1.పాస్టర్.సరిహద్దుల సువర్ణ కుమార్ 2. పాస్టర్ సిహెచ్ దేవయ్య 3.పాస్టర్ ఎల్ యేసయ్య 4.పాస్టర్ వి విజయ్ కుమార్ 5. పాస్టర్ ప్రభాకర్ ప్రస్తుత కమిటీ సభ్యులు.ప్రెసిడెంట్ : టీ. జేమ్స్ వైస్ ప్రెసిడెంట్ : వై.ఏసుపాదం సెక్రటరీ : వై.కిషోర్ జాయింట్ సెక్రటరీ : కె.ప్రసాద్ ట్రేసరర్ : కె. కిరణ్ కార్యవర్గ సభ్యులు : కె. క్రాంతి కుమార్ సి.హెచ్. జాన్ విక్టర్ ఏ.సునీల్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్2 పనులు త్వరలో పూర్తి: ఎంపీ రఘునందన్‌రావు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొల్లూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్2 వద్ద జరుగుతున్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు పరిశీలించారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన అవుటర్ రింగ్ రోడ్డులో ఎగ్జిట్2 అసంపూర్తిగా ఉండటం గత ప్రభుత్వ అసమర్థతేనని విమర్శించారు. అప్రోచ్ రోడ్డుకు కనెక్టివిటీ లేకపోవడం, రైల్వే లైన్ సమస్యల కారణంగా సర్వీస్ రోడ్డు పనులు నిలిచిపోయాయని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. తాను ఎంపీగా ఎన్నికైన తరువాత అన్ని శాఖల సమన్వయంతో నిధులు మంజూరు చేయించామని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. డిసెంబర్ నెలాఖరు కల్లా ఎగ్జిట్2 సర్వీస్ రోడ్డును పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి, ఫిబ్రవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ, విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, మాల్ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు తీసుకురాకుండా చూడాలని, సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి , తహసిల్దార్ హిమబిందు, ప్రిన్సిపల్, తదితరులు ఉన్నారు.

## 'కళ్యాణ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ..



సదాశివనగర్, ఫిబ్రవరి25(తెలంగాణ పత్రిక):

కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఒక వరం లాంటిదని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు.సదాశివనగర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారురాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి పథకం చెక్కును మండల పరిషత్తు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ.1 లక్షా 116 ఆ కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. కల్యాణ లక్ష్మి పథకం చెక్కు అందుకున్న కుటుంబం ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ,ఎంపీడీఓ సంతోష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యానాయక్,సిడిసి చైర్మెన్ ఇర్షాదుద్దీన్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ విండో చైర్మన్ సదాశివారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ ఇబ్రహీం



సిద్దిపేట/నారాయణరావుపేట, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):

నారాయణరావుపేట్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడిగా జక్కాపూర్ గ్రామానికి చెందిన ఎండీ ఇబ్రహీం ను నిమించినట్లు జిల్లా అధ్యక్షుడు మజార్ మాలిక్ నియామకపత్రాన్ని జారీచేశారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ , రాజ్ వీర్ చేతులమీదుగా ఇబ్రహీం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే దిశగా పనిచేయాలని కోరారు . మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనీ చూచించారు.నూతనముగా నియామకం అయినా ఎండీ ఇబ్రహీం మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్ ,రాగుల అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటన బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి

**– మంగపేట మండలం రజక కుల సంఘం**



మంగపేట,ఫిబ్రవరి,25(తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేరా గ్రామ కులానికి చెందిన రజక కుటుంబం పై చేసిన దాడిని కండిస్తూ మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మండల అధ్యక్షులు నూతులకంటి రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అదే విధంగా జిల్లా నాయకులు పావురాల భిక్షపతి మండల ఉపాధ్యక్షులు కుదురుపాక జనార్దన్. ప్రధాన కార్యదర్శి లోంకా రాజు రాచకొండ గణేష్. కోశాధికారి నూతులకంటి ఈశ్వర్ చంద్. గౌరవ సలహా దారులు గట్టికొప్పుల ఉపేందర్. తాటి రమణ మహిళా అధ్యక్షులు పున్నేం నాగలక్ష్మి. ఉపాధ్యక్షులు నూతులకంటి రాధికా. ప్రధాన కార్యదర్శి కొండపర్తి రమ. పుష్ప. అరుణ. జానకమ్మ. లోంకా వెంకటేష్. గంగులి. శ్రీను. గౌరీశంకర్. గణేష్. పాలుగొన్నారు కుమ్మేరా గ్రామ నికి చెందిన రెడ్డి కులస్థులు వేం రాంరెడ్డి సర్పంచ్ ని వెంటనే సస్పెండ్ చెయ్యాలి అదే విధంగా అక్కడ ఈ కార్యక్రమం లో పాల్గొన్నా రెడ్డి కులస్థులను వెంటనే శిక్షిచి అ కుటుంబ నికి న్యాయం చెయ్యాలని కోరడం జరిగింది సమాజంలో ఇలాటివి మళ్ళీ జరగకుండా ప్రభుత్వలు చర్యలు తీసుకోవాలి.

## సుద్దులంలో ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన



కోటగిరి తెలంగాణ పత్రిక పిబ్రవరి 25.

కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..... తడి పొడి విధానం ద్వారా యాజమాన్యం ,నేరుగా వరి విత్తే పద్ధతి,భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగం వంటి ఆధునిక సాగు విధానాలపై రైతులకు వివరించారు. నూతన సాగు పద్ధతులను అనుసరించడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా కూలీల వ్యాయం సుమారు 8000 వరకు ఆదా అవుతుందని,సాగు సమయం కూడా గణనీయంగా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు ఏరియా మేనేజర్ అరుణ్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ప్రశాంత్, లక్ష్మణ్ సామాజిక సేవ కార్యకర్త తోట శ్రీకాంత్, గ్రామ పెద్దలు జగన్నాథ్ రావు, రైతులు సురేష్, గోవిందరావు,అనిల్,శివ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల వేతనాలు చెల్లించాలి

**– సి ఐ టి యు నాయకుడు వినతి పత్రం అందజేత.**



పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25.

మండలంలోని పీహెచ్ సీ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం కొంతమందికి వేతనాలు చెల్లించి, మరికొంతమందికి చెల్లించకపోవడం సరికాదని వేతనాలు రాని ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు పోతంగల్ పీహెచ్ సీ లో అధికారి కరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్ మాట్లాడుతూ...... నిజామాబాద్ జిల్లాలో కొంతమంది ఆశా కార్యకర్తలకు వేతనాలు చెల్లించి, మరి కొంతమందికి చెల్లించకపోవడం ఏంటని ఆయన ప్రభుత్వంపై మండి పడ్డారు. వెంటనే వేతనాలు చెల్లించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పద్మ, అనిత, నాగమణి, శారద, శాంత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## బిహెచ్ఎల్‌లో తోట వెంకటస్వామి పదవీవిరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక



రామచంద్రాపురం బిహెచ్ఎల్ హెచ్ఆర్డీసీ లో అదనపు ఇంజనీర్‌గా దీర్ఘకాలం పాటు సేవలందించిన తోట వెంకటస్వామి పదవీవిరమణ సందర్భంగా హెచ్ఆర్ డీసీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, సహచరులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వెంకటస్వామిపద్మావతి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగ జీవితాన్ని అంకితభావంతో పూర్తి చేసి కొత్త జీవన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న వెంకటస్వామి సేవలను స్మరించుకున్నారు. భెల్ సంస్థ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం దంపతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో చెన్నం మధుశ్రీవాణి, తోట కార్తీక్‌అలేఖ్య కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మనవళ్లు మనవరాళ్లు పాల్గొని ఆనందాన్ని మరింత రెట్టింపు చేశారు.

# డ్రగ్స్‌తో కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలి

**–అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక



జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో బుధవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి ఆరోగ్య చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయితో కలిగే ఇబ్బందులపై యువత, విద్యార్థులకు ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా తీగలనాగరం చెరువు

**– పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**– ఒక కోటి 30 లక్షల రూపాయలతో చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక



బీరంగూడ డివిజన్ పటేల్ గూడ పరిధిలోని తీగలనాగరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువు పరిధిలో ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫెన్సింగ్ నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బండ్ పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, హెచ్ఎండబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్, ఏఈ గులాం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం





**– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గ ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని నూతన కాలనీల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం నిధులు మంజూరు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని నందన్ ప్యారడైజ్ కాలనీలో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం
- హాజరైన అదనపు ఎస్పీ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక

ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజ్, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారుల తో రోడ్డు సేఫ్టీ కమిటీ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు. వివిధ ప్రధాన రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు పైకి అడ్డుగా వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. పలు జంక్షన్లు, రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా నో హెల్మెట్ .. నో పెట్రోల్ అమలు చేయాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను,



ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాల పై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, ఈఈ నేషనల్ హై వేస్ సురేష్ రాథోడ్, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్నయ్య, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల అంతం అసాధ్యం...

- మోడీ ప్రభుత్వానిది నియంతృత్వ పాలన
- సిపిఐ జాతీయ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి25(తెలంగాణ పత్రిక)

దేశంలో మావోయిస్టుల ఏరివేత అసాధ్యమని,అసమానతలు,ఆకలి కేకలు ఉన్నన్ని రోజులు ఉద్యమాలు నడుస్తూనే ఉంటాయని,మావోయిస్టులను అంతం చేయడం సాధ్యమని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో పరిపాలన కొనసాగిస్తుందని సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పై డెడ్ లైన్ పెట్టి, పోలీసులను ఉసిగొల్పటం అప్రజాస్వామికమని అన్నారు. రాజ్యాంగబద్ధ పాలన వీడి, నియంతృత్వ పాలనతో దేశంలో అలజడి రేపెందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వేలాది మంది పోలీసుల బూట్ల చప్పుళ్ళతో, తుపాకీ తూటాలతో సామాన్య అమాయకులు సమిదలవుతున్న నేపథ్యంలో మావోయిస్టులు తీసుకుంటున్న నిర్ణయం తాత్కాలిక విరామమే కానీ,ఉద్యమం అంతం కాదని తేల్చి చెప్పారు. కరీంనగర్ పార్లమెంటు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మావోయిస్టుల పట్ల చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు సమర్థనీయం కాదని అవి ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. మావోయిస్టుల ఏరివేత బిజెపి పార్టీకి గగనకుసుమంగా మారుతుందని స్పష్టం చేశారు. రజాకార్లతో పోరాడి కమ్యూనిస్టులు చేసిన రక్త తర్పణం, సాయుధ పోరాటం, త్యాగాల చరిత్ర కలిగిన తెలంగాణలో రాజకీయ పట్టు సాధిస్తామని అనుకోవటం కలగా మారుతుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపి పాలన సాగించేందుకు ఎంతకైనా వెనుకాడేది లేదనే రీతిలో వ్యవహరించటం సిగ్గుచేటని విమర్శించారు. ఉచితాలపై ఓవైపు సుప్రీం కోర్టు చివాట్లు పెడుతున్నా , పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో పాగా వేసేందుకు ఇప్పటినుంచి కుట్రలు కుతంత్రాలకు తెరలేపుతున్నదని, ఉచిత పథకాల పేర అక్కడి ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుత పోటీ యుగంలో మానవ రహితంగా రాకెట్లు అంతరిక్షంలోకి దూసుకుపోతుంటే, తెలంగాణలో ఇంకా కుల రక్కసి రాజ్యమేలుతుండడం శోచనీయమని అన్నారు. సామాజిక అసమానతలు సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కొన్ని వర్గాలు పావులు కదుపుతున్నాయని, ఇందుకు నిదర్శనమే నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన ఉదంతమని అన్నారు. అగ్రవర్ణ అహంభావానికి రెండు నెలల చిన్నారి బలి కావడం దురదృష్టకరమన్నారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే వారిపై చర్యలు తీసు కోవాలని, ఎఫ్ఐఆర్ కాపీని విడుదల చేయాలన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని,రైతులకు




భరోసా కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని, గత ప్రభుత్వం ప్రారంభించిన పెట్టుబడి సాయం రైతుబంధు పథకాన్ని, రైతు భరోసాగా మార్చి సాయం మరింత పెంచినా విడుదల చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని,. పొలాలు దున్ని నాట్లు వేసి కలుపు తీసిన, పంట కోతకు వచ్చినా ఇప్పటివరకు యాసంగి రైతు భరోసా మొత్తం రైతుల ఖాతాలో జమకాక పోవడం దారుణమని,రైతు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ సక్రమంగా అమలు చేయకపోవడం సముచితం కాదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ యంత్రాంగాన్ని పటిష్టం చేసి భూభారతి పథకాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు. సాదా బైనమాలతో కబ్జాలో ఉన్న వారికి పట్టాలు అందించాలని కోరారు. తెలంగాణ వరప్రదాయిని అంటూ చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరంగా మారడంతో, ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు తిరిగి పూర్వస్థితికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం తో పాటు దేవాదుల , మల్లన్న సాగర్ ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేసి నీటిని పంపింగ్ చేయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కొయ్యడ సృజన్ కుమార్,బోయిని అశోక్,టేకుమల్ల సమ్మయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయిని తిరుపతి,న్యాలపట్ల రాజు, ఏ ఐ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ,నాయకులు గామినేని సత్యం,కూన రవి, శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నాగ్సన్‌పల్లిలో మహిళా డ్వాక్రా సమైక్య భవనానికి భూమిపూజ

సదాశివపేట, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండలంలోని నాగ్సన్‌పల్లి గ్రామంలో మహిళా డ్వాక్రా సమైక్య భవన నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా ఈ భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో మహిళలకు ఉపయోగపడే విధంగా సమైక్య భవన నిర్మాణాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, పార్టీలకతీతంగా అందరూ కలిసి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా నిరంతరం గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష, ఉపసర్పంచ్



పాలాడి ప్రశాంత్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రవి, లత, సుమిత్ర, మంగమ్మ, నర్సింలు, సుధా, నరసింహా గౌడ్ పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, డ్వాక్రా మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "సోల్జర్ కి గన్ను స్టూడెంట్ కి పెన్ను" నినాదంతో వీణవంక లో విద్యార్థులకు పెన్నుల పంపిణీ

- తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పూట్కూరి శ్రీనివాస్..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. "సోల్జర్ కి గన్ను స్టూడెంట్ కి పెన్ను" అనే స్ఫూర్తిదాయక నినాదంతో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో 'సరస్వతీ కటాక్షం' పేరుతో ఈ కార్యక్రమం జరిగింది. చిలుకూరి బాలాజీ సుందరేశ్వర శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహరాజ్ సత్సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు పెన్నులను అందజేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శోభారాణి , దేవునూరి శ్రీనివాస్, జక్కుల శ్రీనివాస్, వీణవంక శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత.



పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25.

పోతంగల్ మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ కాలనికి చెందిన అంకమ్మరావు అనే వ్యక్తి రెండు నెలల క్రితం అతని ఫోన్ పోగొట్టుకోవడం జరిగిందని ఆ యజమాని పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ గుర్తించి ఫోన్ బాధితుడికి ఇవ్వడం జరిగిందని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.


# కందకుర్తి వద్ద గోదావరి నదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన మండలం.. ఫిబ్రవరి 25.

నిజాంబాద్ జిల్లా బోధన్ డివిజన్ పరిధిలోని రెంజల్ మండలనీ కీ బోధన్ పట్టణానికి అతి దగ్గరలో ఉన్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని రెంజల్ మండల కందకుర్తి వద్ద గోదావరి నదిని నిజాంబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రీ పా ఠి బుధవారం రోజున పరిశీలించారు గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి నది పరిసరాలను పరిశీలించడం జరిగింది గోదావరి పుష్కరాలు జూలై 23 నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు గోదావరి పుష్కరాలు నిర్వహిస్తున్నారు ఈ మేరకు ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మరియు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మా తో కలిసి పుష్కర ఘట్లను పరిశీలించడం జరిగింది. పుష్కర గట్ల వద్ద పనులను పరిశీలన పై అధికారులతో చర్చించారు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలవకుండా చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా మరియు ఏసీపీ శ్రీనివాస్ రెంజల్ మండల తాసిల్దార్. సర్పంచులు ఆమె వెంట ఉన్నారు.

# ప్యాలారం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని ఎన్ గార్డెన్స్ నందు మద్దికుంట గ్రామానికి చెందిన శ్రీ ప్యాలారం లక్ష్మీ నరసింహారెడ్డిల కనిష్ఠ పుత్రుడు ప్రశాంత్ రెడ్డి వనజల వివాహవేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో మద్దికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీ ఆంజనేయ స్వామి ఆలయానికి నూతన షెడ్డు భూమి పూజ నిర్వహించిన బిఆర్ఎస్ నేత వాలా హరీష్ రావు

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 25( తెలంగాణ పత్రిక )



శేరిలింగంపల్లి మదినగూడ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నూతన షెడ్డు నిర్మాణా నికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాలా హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, భక్తుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని షెడ్డు నిర్మాణానికి అయ్యే మొత్తం వ్యయాన్ని తానే భరిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే పనులు పూర్తి చేసి ఆలయ కమిటీకి అప్పగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఆర్టీసీ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు..

## కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

**- మంత్రి సీతక్క.**



ఏటూరునాగారం, ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులకు, ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ములుగు మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి లతో కలసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్ని నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, అనుకున్న సమయానికి ముందుగానే అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులు, గుత్తేదారు చోరువ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 జరిగే యాదవ ప్లీనరి సమావేశానికి భారీగా కదలి రండి

**- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25

ఈ నెల 28న హైదరాబాద్‌లోని తెలుగు విశ్వ విద్యాలయంలో నిర్వహించనున్న దక్షిణ భారత దేశ యాదవ ప్లీనరి సమావేశానికి యాదవులు అంతా తరలి రావాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ పిలుపునిచ్చారు మండలం లోని కొత్తపల్లి గ్రామంలో ప్లీనరి కి సంబంధించిన ప్రచార పోస్టర్స్ ను ఆవిష్కరించారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్లీనరిలో యాదవుల సమస్యలపై చర్చించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. యాదవులు రాజకీయంగా చైతన్య వంతుల తోపాటు రాజ్యాధికారంలో భాగస్వాములు కావలన్నారు 18శాతం జనాభా ఉన్న యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని జనాభా ప్రాతిపాధికనా చట్ట సభల్లో యాదవులకు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏటా 5000కోట్లు కేటాయించాలని, డిమాండ్ చేశారు ప్లీనరిని విజయవంతం చేసి యాదవుల ఐక్యత చాటుదామన్నారు. రాష్ట్ర నలుమూలాల నుండి యాదవులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

## వీణవంకలో ఘనంగా సాగిన యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు, యుఫ్ టీవీ,టూరిటో సిబ్బంది..**

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక).




వీణవంక మండల కేంద్రంలో యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. వీణవంక స్థానిక నాయకులు గ్రామ పెద్దలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై పాడి ఉదయ నందన్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యుఫ్ టీవీ సంస్థ ఉద్యోగులు, టూరిటో సంస్థ ఉద్యోగులు, సోషల్ మీడియా,డేటా ఎంట్రీ సంస్థ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై, కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా అందరూ ఆనందోత్సాహాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. నిరుద్యోగులకు మార్గదర్శకుడికి మారిన, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉద్యోగులందరూ పాడి ఉదయ నందన్ రెడ్డి సదా తమకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని, ఆయన నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.వీణవంక గ్రామ స్థానిక నాయకులు మాట్లాడుతూ.. పాడి ఉదయ నందన్ రెడ్డి గ్రామ అభివృద్ధికి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.

# తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

కొత్తగూడెం ఆర్సి : ఫిబ్రవరి 25( తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ క్రీడా పాఠశాల లో 4వ తరగతి ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్రంలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశం పొందదలచిన విద్యార్థుల కోసం మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తెలిపారు. ఈ ఎంపిక పరీక్షలు మార్చి 13-03-2026 నుండి 17-03-2026 వరకు నిర్వహించబడనున్నాయి. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.దరఖాస్తు ప్రక్రియ tgss.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 26వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.

వయోపరిమితి: 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. అవసరమైన పత్రాలు: ఆధార్ కార్డు జిరాక్స్, 3వ తరగతి చదువుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రం (మున్సిపాలిటీ/గ్రామపంచాయతీ), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, కుల ధృవీకరణ పత్రం (అవసరమైతే), నివాస ధృవీకరణ పత్రం, మండల స్థాయిలో నిర్వహించే పరీక్షల ద్వారా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు తుది ఎంపిక పరీక్షలు నిర్వహించబడతాయి. పూర్తి వివరాలకు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కార్యాలయాన్ని సంప్రదిం చాలని, ఫోన్ నంబర్లు 9505423226, 9966125087లో



సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# ఆశ్రమ జూనియర్ కళాశాల పై ప్రత్యేక దృష్టి





**- ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రమిశ్రా.**

**- విద్యార్థులకు క్రమశిక్షణ పై గట్టి సూచనలు.**

ఏటూరునాగారం, ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మంగళవారం రోజున ఐటిడిఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి ఆశ్రమ జూనియర్ కళాశాల బాలికల, తడ్వాయి కళాశాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. బుధవారం నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు బోధనా సిబ్బందితో సమావేశమై పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో నేరుగా మాట్లాడి పరీక్షల ప్రాముఖ్యతను వివరించి, తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రమశిక్షణతో చదువుల పై దృష్టి సారించాలని గట్టిగా సూచించారు. పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి ఏకాగ్రతతో హాజరై మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అలాగే ఆశ్రమ జూనియర్ కళాశాల, తాడ్వాయి, జగ్గన్నపేట పరీక్షా కేంద్రాలలో పరీక్షా ప్యాడ్లు, స్టేషనరీ కిట్ల కొరతను గుర్తించి వెంటనే అవసరమైన పరీక్షా ప్యాడ్లు, స్టేషనరీ కిట్లు మరియు ప్రయాణ భత్యాన్ని అందజేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఆందోళన, నిర్జలీకరణం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తిన పక్షంలో వెంటనే స్పందించాలని ప్రిన్సిపాళ్లు, సెంటర్ ఇన్‌ఛార్జీలు మరియు ఏఎన్ఎమ్‌లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇంకా కళాశాల ప్రాంగణంలో అవసరమైన మరమ్మత్తులు, గ్రిల్ ఏర్పాట్లను అంచనా వేసి, కోతుల బెడద నివారణార్థం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలల సజావుగా నిర్వహణకు ఐటిడిఏ మరియు ఉప సంచాలకుడు గిరిజన సంక్షేమ (డీడీటిడబ్ల్యూ) కార్యాలయాల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి





**- మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం, ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్రంలోని బంజారా కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అన్ని రంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ గుడి హరిత హోటల్ పక్కన తెలంగాణ ప్రభుత్వం సద్గురుసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి కార్యక్రమం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, బంజారా కులస్తులు భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో ప్రభుత్వం వారి సంక్షేమం కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. సమావేశానికి ముందు సీతక్క బంజారా భాషలో మాట్లాడి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకొవాలన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివృద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలని, సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని, గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ముందుగా ములుగు బంజారాల కుల పెద్ద పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారాలకు మద్దిమడుగు లో 20 ఎకరాల స్థలంలో గుడి నిర్మాణం కోసం కేటాయించినందుకు, ములుగు జిల్లా గట్టమ్మ వద్ద సుమారు 20 గుంటల స్థలం, ఆలయ నిర్మాణం కోసం పూర్తి సహకారాలు అందిస్తానని తెలిపినందుకు ములుగు జిల్లా బంజరాల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోరిక గోవింద్ నాయక్, పూజారులు రమేష్ గిరి మహారాజ్, కిషన్ మహారాజ్, ఐటిడిఏ అధికారి జనార్ధన్, రాహుల్, బంజారా కులస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి 108 ఆదిశంకరాచార్యుల విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం

సంగారెడ్డి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



రాష్ట్రవ్యాప్తంగా జగద్గురు ఆది శంకరాచార్యుల 108 విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు బర్దిపూర్ ఆశ్రమం పీఠాధిపతి అవదుత గిరి మహారాజ్ తెలిపారు. సంగారెడ్డి లోని బుధవారం ఆలయ మీడియాతో మాట్లాడుతూ, మొదటి విగ్రహాన్ని బర్దిపూర్ లోని ఆశ్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అఖండ మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానంద స్వామి కూడా పాల్గొన్నారు. ఆదిశంకరాచార్యుల విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రతి ఊర్లో ఎక్కడైతే ప్రతిష్టాపన చేస్తాము అక్కడ మంచి జరుగుతుందని నమ్మకంతో విగ్రహాలను ప్రతిష్ట చేస్తున్నామని ఆశ్రమ పీఠాధిపతి గిరి మహారాజు తెలిపారు. నమ్మిన వాళ్లకు దేవుడు నమ్మని వారికి బూడిదని ఇదివరకే చెప్పినటువంటి సామెతలను అందరూ అర్థం చేసుకొని అఖండ మహామండలేశ్వర సిద్దేశ్వర నంద స్వామి కూడా పాల్గొంటున్నారు కాబట్టి ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రజలందరూ ఆదిశంకర చార్యుల విగ్రహాలకు ఏర్పాటుకు హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

## బాధితునికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ముధోల్:25ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ గ్రామానికి చెందిన లావ్వలే గంగాధర్ ఐ హాస్పిటల్ లో విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై వస్తుండగా ప్రమాదవశాత్తు పడి కాలు, చెయ్యి విరగాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ బుధవారం గంగాధర్ ను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. తొందరలో కోలుకొని ఐ హాస్పిటల్ లో సేవలను అందించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం సుభాష్, చంద్రకాంత్ యాదవ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

- హాజరు శాతం 96.90% నమోదు

సంగారెడ్డి ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



జిల్లాలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు. మొత్తం 18,179 మంది విద్యార్థులకు గాను 17,616 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 16,438 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 1,178 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం 563 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అందులో జనరల్ కోర్సుకు చెందిన 414 మంది, వృత్తి కోర్సుకు చెందిన 149 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం హాజరు శాతం 96.90%గా నమోదైంది. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్/డీఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను, డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు 4 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు 11 కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

## ప్రజల ప్రాణాల పరిరక్షణే మా పరమావధి అనే సంకల్పంతో



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)25/02/26

ఈరోజు వడ్డేపల్లి ఉండవెల్లి అల్లంపూర్ ఉన్న 108 &102 అంబులెన్స్ సేవల పై నేషనల్ క్వాలిటీ ఆడిటర్ ఫయాజ్ షేక్ సమగ్ర ఫిజికల్ ఆడిట్ నిర్వహించారు. ఉద్యోగమే బాధ్యత సేవే దైవం శ్రమే మా ఆయుధం ప్రజల ఆరోగ్యమే మా ఆకాంక్ష" అనే నినాదంతో 108 సిబ్బంది ప్రతిరోజూ ప్రజా క్షేత్రంలో అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఐజ లో అంబులెన్స్‌లో ఉన్న ప్రతి మెడికల్ పరికరాన్ని నిశితంగా తనిఖీ చేశారు. అత్యవసర సమయాల్లో ఒక క్షణం కూడా విలువైనదే అన్న దృష్టితో ఆక్సిజన్ సిలిండర్లు, సక్షన్ యంత్రాలు, మానిటర్లు, స్ట్రెచర్లు తదితర పరికరాల పనితీరును పరిశీలించారు. మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, స్టాక్ రిజిస్టర్, పేషెంట్ కేర్ రికార్డులు, కాల్ లాగ్ బుక్స్ వంటి పత్రాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నర్సింలు , పైలెట్లు శ్రీధర్, భార్గవ్, అహ్మద్, పాల్గొని అవసరమైన వివరాలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ రత్నమయ్య మాట్లాడుతూ, 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు అత్యవసర సమయంలో వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి అని తెలిపారు.

## రజక కుటుంబం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక )



రాష్ట్రంలో పెత్తందారులు బీసీ లపై దాడులు విధ్వంసాలకు పాల్పడటం దారుణం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేర గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామి వారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా ఆరజకులపై దాడి చేయడం దుర్మర్గపు చర్య కుటుంబ సభ్యులు దాడి జరపొద్దని, బాధితులు పెత్తందారుల కాళ్లపై పడి దండం పెట్టిన కనికరించని ఆ పెత్తందారులు బిడ్డను కాళ్లతో తన్ని విసిరేయడంతో పసి బిడ్డ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి మరణించడం అత్యంత బాధాకరం ఈ విదంగా పెత్తం దారులు కృరంగా కిరాతకంగా మానవత్వానికి మచ్చ తెచ్చేవిదంగా దౌర్జన్యం చేయడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థం అవుతున్నది ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్.

## మొబైల్ బాధితులకు ఊరట, 63 చోరీ ఫోన్లు రికవరీ చేసిన సిరిసిల్ల పోలీసులు

- రూ. 6 లక్షల విలువైన ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ మహేష్ బి. గితే
- సెల్ ఫోన్ పోతే వెంటనే CEIR పోర్టల్లో ఫిర్యాదు చేయండి
- దొంగిలించిన ఫోన్లు కొంటే క్రిమినల్ కేసులు తప్పవు ఎస్పీ హెచ్చరిక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక



మొబైల్ ఫోన్ల రికవరీలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం అద్భుత ఫలితాలను సాధిస్తోంది. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోయిన, అలాగే చోరీకి గురైన సుమారు రూ. 6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లను ఐటి కోర్ టీం రికవరీ చేసింది. ఈ ఫోన్లను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'మొబైల్ రికవరీ మేళా' ద్వారా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం పరికరం మాత్రమే కాదని, అందులో బ్యాంక్ ఖాతాలు, వ్యక్తిగత సమాచారం వంటివి నిక్షిప్తమై ఉంటాయని పేర్కొన్నారు.మొబైల్ పోగొట్టుకున్న వెంటనే బాధితులు ఒఒఒ.ఎవఅఠీ.స్త్రశీజ.అఅ పోర్టల్లో ఫోన్ ఐఎంఈఐ నంబర్లు బ్లాక్ చేయాలని, తద్వారా ఫోన్ దుర్వినియోగం కాకుండా చూడవచ్చని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయని దొంగిలించబడిన ఫోన్లు కొంటే చిక్కుల్లో పడతారని హెచ్చరించారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, దొంగతనపు ఫోన్లు అని తెలిసి కొనుగోలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి, పొరుగు రాష్ట్రాల నుండి సైతం ఫోన్లను వెలికితీసిన ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పోయిన ఫోన్లు మళ్ళీ దొరుకుతాయని ఊహించలేదని, తమ ఫోన్లను అప్పగించిన పోలీసులకు బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్. ఐ యాదగిరి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అరైవ్అలైవ్'లో భాగంగా హెల్మెట్ అవగాహన కార్యక్రమం

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వాహనదారులకు హెల్మెట్లు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)25/02/26



తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అరైవ్అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఎర్రవల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీ బి.ఎం. సంతోష్ స్వయంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు ధరింపజేసి రోడ్డు భద్రతపై స్పష్టమైన సందేశం ఇచ్చారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రతి ప్రాణం అమూల్యమైనది అని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా, అది ఒక కుటుంబ భవిష్యత్తును కాపాడే రక్షణ కవచమని తెలిపారు. యువత ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. రోడ్డు భద్రతను సామాజిక బాధ్యతగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపిఎస్. మాట్లాడుతూ 'అరైవ్అలైవ్' కార్యక్రమం లక్ష్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ వినియోగించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీ వై. మొగిలయ్య , గద్వాల్ టౌన్ సిఐ టంగుటూరి శ్రీను, గద్వాల పట్టణ ఎస్సైలు సతీష్ జహంగీర్ లు, ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు, సిబ్బంది మరియు పోలీసు అధికారులు పాల్గొని వాహనదారులకు అవగాహన కల్పించారు.

## చిత్తడి నేలల పరిరక్షణతోనే పర్యావరణ సమతులతో. ఉమ్మడి సర్వేలు చేపట్టి గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 25




ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్స్) అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చిత్తడి నేలల గుర్తింపు, సంరక్షణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చిత్తడి నేలలను శాస్త్రీయంగా గుర్తించి, వాటిని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో భాగంగా అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహించాలని సూచించారు. చిత్తడి నేలల వల్ల భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, జీవవైవిధ్యం పెంపొందుతుందని, వీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను కేవలం పర్యావరణ దృక్కోణంలోనే కాకుండా, పర్యాటక కేంద్రాలుగా కూడా తీర్చిదిద్దే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, సమగ్ర నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖాధికారి (డిఎఫ్ఓ) సుశాంత్ సుఖదేవ్ బోబడే, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, మత్స్య శాఖ ఏడి రాజ నర్సయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 3న జమ్మికుంటలో 'మెగా రంగ్ హోలీ'. పోస్టర్ ఆవిష్కరించిన ప్రముఖులు






- జమ్మికుంటలో రంగుల హరివిల్లు.. బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో 'మెగా రంగ్ హోలీ'!
- హుషారుగా సురక్షితంగా.. జమ్మికుంటలో 'హోలీ' సంబరాలు!
- హోలీ ఫెస్టివల్ నీ విజయవంతం చేయండి.బ్రదర్స్ టీం

హుజురాబాద్ ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక

జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బ్రదర్స్ టీమ్ ఆధ్వర్యంలో మెగా రంగ్ హోలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు.ఈ వేడుకలను రంగుల హరివిల్లుగా, సాంస్కృతిక ఉత్సాహంతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి బ్రదర్స్ టీమ్ తరఫున ఉచితంగా రంగులు, సంగీతం మరియు స్ప్రింక్లింగ్ వాటర్ సిస్టమ్ ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు, యువత ఉత్సాహంగా, సురక్షితంగా హోలీ పండుగను ఆనందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్) పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్ హాజరై హోలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత ఐక్యతతో, ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు.వేడుకల సందర్భంగా మద్యం, గుడ్లు, ధూమపానం వంటి ఇతరులకు హాని కలిగించే పదార్థాలు పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. అందరూ నియమాలను పాటిస్తూ సంతోషంగా రంగుల పండుగను జరుపుకోవాలని కోరారు.ఈ మెగా రంగ్ హోలీ ఉత్సవాన్ని బ్రదర్స్ టీం ఆర్గనైజర్స్ పాతకల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరామ్,సామల వెంకట్ రెడ్డి, కొత్త గణపతి రెడ్డి, పనికరి మహేష్ , మహేష్ ప్రణయ్, శివనాగరాజు, సందీప్, అఖిరానందన్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్ మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అబ్దుల్లాపూర్ మెట్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ):

అబ్దుల్లాపూర్ మెట్ మండల నూతన సర్పంచుల సమావేశం ఏర్పాటు చేసుకుని అన్ని గ్రామాల సర్పంచుల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గంని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్క రవీందర్ రెడ్డి (గండిచెరువు),ప్రధాన కార్యదర్శిగా కందికంటి విజయ్ కుమార్ (బండరావిరాల),ఉపాధ్యక్షులుగా ఉప్పు మాధవి-నవీన్ కుమార్ (బలిజగూడ),కోట ప్రభాకర్ రెడ్డి (పిగ్లీపూర్),రాచపాక నవనీత -మహేశ్ (అనాజ్‌పూర్ ),కోశాధికారిగా ఎర్రవల్లి గౌరీశంకరాచారి (బాటసింగారం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకొన్న కార్యవర్గం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మందుగుల విజయ-శ్రీశైలం గౌడ్ (అబ్దుల్లాపూర్ మెట్),పబ్బతి బాలకిషన్ గౌడ్ (చిన్నరావిరాల), కోలన్ లక్ష్మీప్రసన్న-రవీందర్ రెడ్డి (కవాడిపల్లి ),దేశారం రాఘవేందర్ గౌడ్ (ఇనాంగూడ),అంతటి హేమలత-జంగయ్య గౌడ్ (గుంతపల్లి),



ఎర్ర వెంకటేష్ యాదవ్ (జాఫర్ గూడ ),మేడిపల్లి ప్రియ-చంద్ర శేఖర్ గౌడ్ (మజీద్ పూర్),అల్లి ఐలయ్య యాదవ్ (లష్కర్ గూడ) తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాబురావు
- టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ.
- వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి.

హుజురాబాద్ ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఎలాంటి షరతులు లేకుండా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడతాడి బాబురావు అన్నారు. బుధవారం రోజున డైరీ ఆవిష్కరణ అనంతరం బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టు సంఘం ఏదైనా ఉందంటే ఫెడరేషన్ మాత్రమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు ఎలాంటి షరతులు పెట్టకుండా వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ అక్రిడేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, రాష్ట్ర నాయకులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, కందుకూరి రాజు, నాగపురి రాజు, దొడ్డే రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కామారెడ్డి , ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారాజంపేట మండలంలో గల కొండాపూర్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కొండాపూర్ ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీల కు సంబంధించిన సేవలు చిన్నపిల్లలకు సంబంధించిన వ్యాధి నిరోధక టీకాల వివరాలు , ఇతర వైద్య సేవల గురించి తెలుసుకోవడం జరిగింది ఆరోగ్య కేంద్రం లో గల హాజరు పట్టికను , అవుట్ పేషెంట్ రిజిస్టర్ వివరాలను , మందులు ఔషధాల యొక్క నిలువ రిజిస్టర్ , మందుల పంపిణీ వివరాలను గురించి ఆరోగ్య కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పర్యవేక్షణ సమయంలో ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలను ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ సిబ్బందికి కావలసినటువంటి సదుపాయాల గురించి కలెక్టర్ ఆరా తీయగా సిబ్బందికి కావలసినటువంటి మూత్రశాలలు మరుగుదొడ్ల విషయంలో ఇబ్బంది ఉన్నందున వెంటనే తగిన చర్యలు చేపట్టాలని స్థానిక గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. కొండాపూర్ గ్రామంలో గల ప్రజలకు వివిధ వైద్య సేవల కోసం ఎర్రపహడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళవలసి వస్తుంది అట్టి సేవలు అన్నిటిని రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందేలా చూడాలని అక్కడి ప్రజలు విజ్ఞప్తి చేయగా కలెక్టర్ వెంటనే



స్పందించి అన్ని రకాల వైద్య సదుపాయాలు ఆరోగ్య సేవలు రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందేలా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా,, రవీందర్ గౌడ్ ,జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామిరెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఖాసీం ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ పెన్షనర్‌లకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- పోలురాజు ములుగు టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు.

ఏటూరునాగారం, ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు సీతక్క మంత్రి వర్యులు, మంత్రివర్గము అందరికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు అమలు చేయనున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం చేపట్టడం మరియు ఉద్యోగులకు కోటి బీమా సదుపాయం కల్పించడం లాంటి, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లిస్తూ ప్రత్యేక డైరెక్టరేట్ ను మంజూరు చేయడం లాంటి ఉద్యోగ అనుకూల విధానాలను ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు, తెలుపుతున్నామని టీఎన్జీవో అధ్యక్షులు& ఉద్యోగ జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ టిఎన్జీవో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ముజీబ్ లు, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ గార్ల కృషి ఉద్యోగ వర్గానికి ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్యసేవలు అందక భారంగా మారిన వైద్య ఖర్చుల ను తొలగిస్తూ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య



పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా హర్షాతి రేఖలు వ్యక్తం చేస్తూనే, ఇంకా రాబోయే రోజుల్లో 51% ఫిట్మెంట్ తో 1.7.2023 నుండి అమలు అయ్యేలా పిఆర్సి, పెండింగ్ డి ఏ ల మంజూరు, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లుల బకాయిలు జమ లాంటి సమస్యలను ప్రభుత్వం పరిస్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీఎన్జీవో యూనియన్ ములుగు పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేశారు.

# మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేసిన టిఎన్జీవోస్ ములుగు జిల్లా నాయకులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఉద్యోగుల ఆరోగ్య కార్డులు ఇచ్చినందుకు మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పోలురాజు ఆధ్వర్యంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు నగదు రహిత ఆరోగ్య పథకం చేపట్టడం మరియు ఉద్యోగులకు కోటి రూపాయల బీమా సదుపాయం కల్పించడం లాంటి, పథకాలను అమలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్యసేవలు అందక భారంగా మారిన వైద్య ఖర్చులను తొలగిస్తూ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా మరియు ములుగు జిల్లా టీఎన్జీవోస్ ఉద్యోగులుగా హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల మిగతా పెండింగ్ సమస్యలన్నీ అతి త్వరలోనే పరిష్కరించాలని మంత్రినీ ఈ సందర్భంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి



మేడి చైతన్య, కేంద్ర కమిటీ సభ్యులు భూక్య లాల్ నాయక్, అసోసియేటివ్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టి ప్రదీప్, భాస్కర్ రాంగోపాల్ శ్రీనివాస్ స్వామి శ్రీ వాణి జయ, పరం సింగ్, 4వ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, శ్రీకాంత్ రవీందర్ యశ్వంత్ మొదలగు వారు పాల్గొని హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఐజ మున్సిపాలిటీ రెండో వార్డులో పర్యటించిన కౌన్సిలర్ రజాక్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)25/02/26

మున్సిపల్ చైర్మన్ సి.ఎం. సురేష్ ఆదేశాల మేరకు, ఐజ మున్సిపాలిటీ రెండో వార్డులో పర్యటిస్తూ వార్డులో నెలకొన్న సమస్యలపై స్థానిక కౌన్సిలర్ రజాక్ ప్రజలతో చర్చించారు... వార్డులో డ్రైనేజీ ఇబ్బందులు ఉన్నాయని స్థానికులు తన దృష్టికి తీసుకురాగా, కౌన్సిలర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం అధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ మౌల , ఉత్తనూర్ బాష , శేఖర్ , కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మంచాల మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 49 వేల రూపాయల చెక్కుల అందజేత



మంచాల ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ):

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని అందరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.బుధవారం మంచాల మండలానికి చెందిన 46 మంది లబ్దిదారులకు 17లక్షల49వేల రూపాయల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదలందరికి సంక్షేమ ఫలితాలు అందుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమంలో అభివృద్ధి పనులలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముందువరుసలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,బైరిక,రమాకాంత్ రెడ్డి,గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్,నూకం బాలరాజు,బుడిగల పరమేష్,దాసరమోని అశోక్, రావుల నాగరాజు,కంబాలపల్లి బుగ్గరాములు,మారగోని జగన్ గౌడ్, కాట్రోత్ మధు,నవీన్,హరియా,పున్నంసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్లో ఆలయంలో చోరికి యత్నం విఫలం



తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 25

నిర్మల్ పట్టణంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో చోరీకి యత్నించిన దుండగులు.లాకర్ తాళం వెళ్లకపోవడంతో హుండీని ఆలయం బయట వదిలి వెళ్లిన దుండగులు.పోలీసులకు పిర్యాదు చేసిన ఆలయ కమిటీ సభ్యులు. కేసు దర్యాప్తు చేసి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

# హెల్మెంట్ ధరించండి - ప్రాణాన్ని రక్షించుకోండి

- గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్సై బి. గిరిధర్ రెడ్డి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని, ఎస్సైబి. గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం గూడూరు మండలం లో వాహనదారులకు రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాహనాలన్నిటికీ సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండి ఎలిమెంట్ తప్పకుండా ధరించాలన్నారు. వాహనం నడిపే సమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడకూడదని, రోడ్డు ప్రమాదాల నివారణకై తగు చర్యలు పాటించాలని సూచించారు. లేనియెడల కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట పోలీస్ కానిస్టేబుల్ లు కుమార్,రాము సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు,తదితరులు పాల్గొన్నారు.

## పసిబిడ్డను కాలుతో తన్ని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

- దాడికి పాల్పడిన పెత్తందారులపై అట్రాసిటీ కేసు పెట్టాలి
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్

సదాశివపేట, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ తాడూర్ మండలం కుమ్మెర జాతరలో 2నెలల పసిబిడ్డను కాలుతో తన్ని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ కుమ్మెర జాతరలో రజకులు, దళితుల పై పాశవికంగా దాడి చేసి రెండు నెలల పసికందును హత్య చేసిన అగ్రకుల పెత్తందారులపై హత్యా కేసు, అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన సభ్య సమాజం సిగ్గు పడేలా ఉన్నదని అన్నారు. పెత్తందారులు బాధిత కుటుంబ సభ్యులను చిత్ర హింసలు పెడుతున్నా పోలీస్ ప్రేక్షక వహించారని అన్నారు. నిందితులను వదిలిపెట్టి, బాధితుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐ, ఎస్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న గ్రామ సర్పంచ్ ను వెంటనే అరెస్టు చేసి సస్పెండ్ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని .భాదిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారికీ సిపిఎం పోరాటం చేస్తున్నదని అన్నారు.

## బాల్యవివాహాలు అక్రమ దత్తతలను నిర్మూలించాలి: పిల్లల సందీప్



వేములపల్లి ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక:

అక్రమ దత్తతలను నిర్మూలించాలని వేములపల్లి మండలం ఆమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమములో గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ అన్నారు.మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా కూడా బాల్యవివాహాలు జరగకూడదని దానివల్ల పిల్లల్లో నష్టాలు కలుగుతాయని పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగరని 18 సంవత్సరాల నిండిన తర్వాత 21సంవత్సరాలు లోపు పెళ్లి చేసుకోవచ్చని పిల్లలకు తెలియజేయడం జరిగింది. మరియు బాగా చదువుకోవాలని తెలియజేయడం జరిగింది. గ్రామంలో అక్రమ దత్తత పిల్లల అమ్మకాలు జరగకూడదని తెలియజేయడం జరిగింది. తరువాత పిల్లలకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల మీద వ్యాసరచన పోటీ పెట్టడం జరిగింది. నలుగురు పిల్లలకు బహుమతులు సర్పంచ్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సూపర్వైజర్ పరిమి రజిని,ఆలయ కమిటీ చైర్మన్ విద్యాసాగర్,ఇన్చార్జి హెచ్ఎం అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు రవికుమార్ , పుల్లయ్య, పద్మ,అంగన్వాడీ టీచర్స్ కాంతమ్మ, అనిత గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేగుంట 3వ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు

- డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం



చేగుంట ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక )

మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వార్డు మెంబరు చిట్టబోయిన శ్రీ రమణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ఇందులో భాగంగా వార్డులో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ నేడు అధికారికంగా భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వంశీ, శివలక్ష్మి, సాయిబాబా, రవి, మౌనిక, నాగరాణి, ఉదయ్ రాజ్‌తో పాటు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజలందరికీ విద్య, వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వేములపల్లి ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక:



ప్రజలందరికీ విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామములో సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను లయన్స్‌క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పేదవాడిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందించడమే రేవంత్ సర్కార్ లక్ష్యమన్నారు. దాతృత్వం కు మిర్యాల సోదరులు రాశీమ్మూర్తి,సుధాకర్, వెంకటేశ్వర్లు నిలిచారని కొనియాడారు.మనం సంపాదించిన సంపదను ఇతరులకు పంచడంలో సంతృప్తి లభిస్తుందని అన్నారు.మారుమూల ప్రాంతాల్లోని పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు లో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చామని పేర్కొన్నారు. మెగా హెల్త్ క్యాంపు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఏ ఆపద వచ్చిన గ్రామ ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన వచ్చిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్, ఎలికంటి భరత్, ఉపసర్పంచ్ శాలెం రాజు, రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్, ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహాదేవ్,జిల్లా కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల రామ్మూర్తి,వెంకటేశ్వర్లు,కొండ సంతోష్, రాచర్ల కమలాకర్, తోట శ్యామ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న క్యాబ్ డ్రైవర్

- డబ్బు కంటే మంచితనం.. నిజాయితీ గొప్ప అని చాటాడు

భిక్కనూరు ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రానికి చెందిన గడ్డం మహేష్ కుమార్ ముదిరాజ్ క్యాబ్ డ్రైవర్ గా హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నారు,నిన్న రాత్రి ఉబర్ క్యాబ్ డ్రైవర్ ద్వారా ఆశిష్ కుమార్ ప్రయాణాన్ని బుక్ చేసుకున్నాడు, ప్రయాణం ముగిసిన తర్వాత ఆ కస్టమర్ క్యాబ్లో మర్చిపోయిన బ్యాగులో రూ,2.40 లక్షల నగదు ఉన్న బ్యాగును మర్చిపోయి దిగిపోయారు,ఆ తర్వాత క్యాబ్ ను గమనించిన డ్రైవర్ మహేష్ కుమార్ ముదిరాజ్ అందులో పెద్దమొత్తంలో నగదు ఉండటం చూసి ఏమాత్రం ఆశపడకుండా వెంటనే సమీపంలోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాడు.

**సీఐ చేతుల మీదుగా నగదు అందజేత**

ఈరోజు ఉదయం బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో సీఐ సమక్షంలో ఆ నగదు రూపాయలను బాధితుడికి అందజేశారు,తన కష్టార్జితం తిరిగి దక్కడంతో ఆకస్టమర్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి, డ్రైవర్ మహేష్ కుమార్ ముదిరాజ్ చూపిన నిజాయితీని చూసి సిఐ గారు ప్రత్యేకంగా అభినందించారు. కష్టాల్లో ఉన్నప్పుడు కూడా పరాయి సొమ్ముకు ఆశపడకుండా ఉండటం నిజమైన మానవత్వం అని పోలీసు అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు గడ్డం మహేష్ కుమార్ ముదిరాజ్ వంటి వ్యక్తులు సమాజానికి స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

# బొల్లె వెంకట చలమయ్య జ్ఞాపకార్థం భారీ రక్తదాన శిబిరం





వెంకటాపురం, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25:

ఆపదలో ఉన్న వారికి అందించే రక్తం మరొకరికి పునర్జన్మను ప్రసాదిస్తుందని, రక్తదానం ప్రాణదానంతో సమానమని ములుగు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు ఆత్మకూరి పట్టాబి పేర్కొన్నారు. బుధవారం వెంకటాపురం గ్రామంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బొల్లె వెంకట చలమయ్య జ్ఞాపకార్థం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ మరియు చేయూత స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ రక్తదాన శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయంలో ఉన్నవారిని కాపాడవచ్చని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల అవసరాల దృష్ట్యా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిబిరంలో సుమారు 33 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు వెల్లడిస్తూ, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులను అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పవన్ కుమార్, రక్తదాన శిబిరం నిర్వాహకులు బొల్లె సుదీర్, భాను, దాసు, సౌమిత్, బట్టి విజయ సూర్య, తాటి శ్రావణ్, కూసం సాంబం, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు ఆదినారాయణ, పార్థు తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్లో వైకుంఠధామం మౌలిక సదుపాయాల పరిశీలన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక



మన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చిలుకనగర్ 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అక్కిటి ఆగం రెడ్డి ఆధ్వర్యంలో మన డివిజన్ పరిధిలోని వైకుంఠధామము యొక్క మౌలిక సదుపాయాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో వైకుంఠధామం లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని విమర్శించారు వైకుంఠధామం లో 'పిచ్చి మొక్కలు' ఏపుగా పెరగడంతోపాటు కనీస వసతి అయిన 'నీటి సౌకర్యం' లేకపోవడంతో 'దహన సంస్కారాలకు' వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 'ఆవేదన' వ్యక్తం చేశారు. ప్రస్తుతం మన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని, ఆయా సమస్యల పరిష్కారానికి గాను రానున్న రోజుల్లో మెరుగైన మౌలిక వసతులను కల్పించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజార్ జగన్ గౌడ్ కొంపల్లి బాలరాజ్ నల్లవల్లి మహేందర్ గండికోట గణేష్ దండగుల శంకర్ మామ అమర్, కూరేలి యాదగిరి, కొంద్ర రాములు, రామ్ చర్ల బలరాం, పల్నాటి కిష్టయ్య పొడిశెట్టి కృష్ణ భాస్కర్ రెడ్డి, పల్నాటి డేవిడ్, మారపాక సాయిలు, బి .ఎం కిరణ్ పల్నాటి రమేష్ ,పగడం రాంనర్సయ్య, సంధ్య, గండికోట భరత్, మహేందర్, కిరణ్, సోనా మరియు బస్తీ వాసులు తదితులు పాల్గొనడం జరిగింది.

# సంగారెడ్డి లోని 28వ వార్డు కౌన్సిలర్ సంగీత మహేష్‌లకు ఘన సన్మానం

సంగారెడ్డి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి పట్టణంలో జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో 28 వార్డు నుండి గెలుపొందినటువంటి సంగీత మహేష్ లకు చాణక్యపురి కాలనీ వాసులందరూ కలిసి శాలువా కప్పిఘనంగా సన్మానం చేశారు. ప్రతి విషయంలోనూ ముందడుగు వేసే మహేష్ కు అందరూ ఆదరణ చూపించారు కాబట్టి ఆయన ముందంజలో గెలుపొందడం జరిగిందని గెలుపు ఓటములు పక్కన పెట్టిన గత ఐదు సంవత్సరాలుగా ఆయన అదే పార్టీలో ఉండి అదే వాడు నుండి గెలుపొంది అందరికీ కాలనీవాసులకు మంచి చేశారని అందరి తరపున చైతన్యపురి కాలనీ వాసులు కూడా సన్మానం చేయడం జరిగినది. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడం అంటే పనిచేసి చూపించడమే నాయకుల లక్షణమని తెలిపారు. ఇలాంటి అప్పుడు మన వార్డులో గానీ పక్కవాడిలో గాని చెత్త చెదారం గాని మరియు మంచినీటి సౌకర్యం గాని సిసి రోడ్ల నిర్మాణానికి గాని నా యొక్క కృషి నేను చేస్తానని అందరికీ ఆయన హామీలు ఇవ్వడం మూలంగా అత్యధిక మెజారిటీతో గెలిచిన వారికి ఘనంగా సన్మానం చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచే విధంగా ఉందని తెలియజేశారు. ప్రజా బాటలో నడుచుకుంటూ పోతూ ప్రజల బాగోగులను చూసుకుంటూ ఉంటూ అందరిలాగే తను ఒక కౌన్సిలర్ గా బాధలను అర్థం చేసుకొని ప్రతి పనిలోనూ ముందడుగు వేసి అందరి ఆప్యాయతలు మోసిన అతను



ఆప్యాయతను అందరం అర్థం చేసుకోవాలని అలాంటప్పుడే నిజమైన మన నాయకుడని కాలనీవాసులు తెలపడం జరిగినది. నాయకుడి లక్షణాలు ఉన్నటువంటి మహేష్ రాను రాను మంచి పదవులు తెచ్చుకొని అదే బాటలో నడవాలని అందరి ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు. ప్రతి పనిలో ముందుండి ప్రజల ఆదరణ పొంది మళ్లీ ఐదు సంవత్సరాలు ప్రజా ఆదరణతో కౌన్సిలర్ గా ఏదైనా సంగీత మహేష్ లకు ఘన సన్మానం మా తరపున చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి, అడివప్ప కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి






- ఏయిమ్స్ ఆసుపత్రి వైద్యులు ఎగ్గెన శ్రీనివాస్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక )

మంచిర్యాల పట్టణంలోని అగస్త్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్ ) ఆసుపత్రి వైద్యులు, ఎయిమ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎగ్గెన శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకొని బుధవారం ఆసుపత్రి లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో అడ్వకేట్లు, వైద్యులు, ప్రజాప్రతినిధు లు, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ముందుగా ఎగ్గెన శ్రీనివాస్ కు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యులు ఎగ్గన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి రక్తదాతలు కండి అంటూ పిలుపునిచ్చారు. రక్తం ఎంతో విలువైనదని, ఆపదలో ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుందని గుర్తు చేశారు.ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో థలసేమియా, సికిల్ సెల్ అనీమియా, క్యాన్సర్, గర్భిణీ స్త్రీలు మరియు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు కూడా అత్యంత అవసరమన్నారు. రక్తదానంపై అవగాహన పెంపొందించడం, రక్తదానం యొక్క ప్రాణరక్షక ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తము యూనిట్లను మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఏం ఏ జిల్లా అధ్యక్షులు వైద్యులు ఆర్. రవి ప్రసాద్, కోశాధికారి వైద్యులు చందూరి సంతోష్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జనరల్ కార్యదర్శి చందూరి మహేందర్, మరియు సీనియర్ న్యాయవాదులు అకుల రవీందర్, క్రెడాయి అధ్యక్షులు పూరెళ్ల పొచమల్లు, మరియు పలు సామాజిక సంక్షేమ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారాజంపేట మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేసి, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి భోజనం పై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై తరగతి గదిలో 10 వ తరగతి విద్యార్థులతో కలిసి లెక్కల ప్రక్రియ (గణిత సమస్యలు) చేయించి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, గణితం పై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. సమస్యలను సులభంగా పరిష్కరించే పద్ధతులను వివరించి, నిరంతర అభ్యాసం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. అలాగే, సి.ఎస్.ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు పఠనం పై ఆసక్తి పెంపొందించుకోవాలని, గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కోడింగ్, రోబోటిక్స్ విభాగాల్లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను



పరిశీలించి వారిని అభినందించారు. సాంకేతిక విద్యలో ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు. పాఠశాల వసతులు, బోధన విధానం, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజు , మండల విద్యాధికారి పూర్ణచంద్రరావు , మండల ఎండీఓ బాలకృష్ణ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర , ఉపాధ్యాయ బృందం , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పసి గుడ్డును బలిగొన్న అగ్రవర్ణాల వారిని శిక్షించాలి

- బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్

కామారెడ్డి, ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ కామారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మానవత్వం మంటగలిసింది, ముక్కుపచ్చలారని పసిగుడ్డును అగ్రకుల దురహ్మకారం బలి తీసుకుంది. కుమ్మెర గ్రామం, నాగర్కర్నూల్ జిల్లా లో,మల్లన్న జాతరలో గుడిలో మొక్కు చెల్లించుకున్న చాకలి కులస్తుల మీద దాడి చేసి, ముక్కు పచ్చలారనీ పసిగందునీ కాలితో తంటే.. తల్లడిల్లి సచ్చిపోయింది. ఇదీ దుర్మారమైన చర్య మానవత్వం లేని ఉన్మాదులు ఈ దాడికి పాల్పడుతున్నారు. సర్పంచ్ తుకారాం, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి మరియు మధు రెడ్డిలను కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బేబీ మౌనిక గణేష్ కుటుంబానికి న్యాయం చెయ్యాలి, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, అఖిల పక్ష పార్టీలు, సబ్బండా వర్గాలు, యావత్ విద్యార్థి సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేయాలి, ఆ కుటుంబానికి అండగా నిలువ్వాలి. ఈ అమానుష్య క్రూరమైన దాడిని ముక్తకంఠం తో ఖండించాలి.ఈ దాడి యావత్ బహుజన సమాజం మీద జరిగిన దాడిబాధ్యులు అయినా వారిని సర్పంచ్ తుకారాం,శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డిసతీష్ రెడ్డిలను చట్టరీత్య కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. దేశ అధినాయకురాలు భావి భారత ప్రధాని ఉక్కు మహిళ అక్క మాయావతి గారు అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే లక్షలాది మంది రౌడీలను శిక్షించడం చూశారు. మాకు అధికారం ఉంటే ఎలా ఉంటుందో ఉత్తరప్రదేశ్లో చూశారు. మా రాష్ట్ర అధ్యక్షులు



ఆధ్వర్యంలో తెలంగాణలో బహుజన రాజ్యంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలియజేస్తున్నాము. బహుజన సమాజమా ఆలోచన చేయాలి ఎందుకు బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీల పైన దాడులు జరుగుతున్నాయి. అగ్ర కులాల మీద దాడులు ఎందుకు జరగడం లేదు బహుజన సమాజం ఆలోచించి ఐక్యమై బహుజన రాజ్యం సాధిస్తే ఇలాంటి దాడులు బహుజనులపై జరగకుండా ఉంటుంది. ఇందులో పాల్గొన్నవారు జిల్లా ఇన్చార్జి కొక్కొండ రాజేందర్, ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు మర్లు సాయిబాబు, ఎల్లారెడ్డి అసెంబ్లీ ఉపాధ్యక్షులు కుసల కంటి సాయిలు, కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ ఉసిరికాయలు, కామారెడ్డి అసెంబ్లీ ఉపాధ్యక్షులు దుబ్బాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గౌడ సంఘం ఆర్థిక సాయం



ఆత్మకూర్: ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):

మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన మారేడు గోడ బిక్షపతి కుటుంబానికి రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర స్వామి గౌడ సంఘం తరఫున రూ.21,532 ఆర్థిక సాయం అందజేశారు. గౌడ కులస్తులకు గత 20 సంవత్సరాలుగా సేవలు అందించిన బిక్షపతి కుటుంబానికి సంఘం సంఘీభావంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కక్కర్ల సాంబయ్య, ఉపాధ్యక్షులు గట్టు వేణు గౌడ్, మాజీ జెడ్పిటిసి రాధిక రాజు, ఆత్మకూర్ మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కక్కర్ల బాలకృష్ణ, బత్తిని జగన్, బత్తిని వీరస్వామి, కక్కెర్ల కుమారస్వామి, చిన్న కక్కెళ్ళ నాగేష్ గౌడ్, రాజు గౌడ్, కుమారస్వామి, తడక భాస్కర్, బబ్బులు శ్రీనివాస్, బబ్బురు సాంబశివుడు, ధర్మపురి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

- పేదవారి సొంతింటి కళ నిజమైన వేళ
- ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



ఆత్మకూర్: ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం లోని పెద్దాపురం, గూడెప్పాడు, మల్కాపేట గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఏంసి మార్కెట్ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కార్మిక రైతు వ్యతిరేక చట్టాల రద్దుకై ఐక్యంగా పోరాడాలి సిఐటియు నాయకుడు పిట్టల అర్జున్



తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 25

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక రైతు వ్యతిరేక చట్టాల రద్దుకై గ్రామస్థాయి నుండే రైతులను వ్యవసాయ కూలీలను కార్మికులను ఐక్యం చేయవలసిన తరుణం వచ్చిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. బుధవారం నాచారం సీతారాంపురం గ్రామ పంచాయతీల సమన్వయ కమిటీ సమావేశం సునీత అధ్యక్షతన నాచారంలో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే లేబర్ కోడ్ లవల్ల పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు జీతాలు పెంపు లాంటివి అడిగే హక్కును కార్మికులు కోల్పోతారని అన్నారు. కార్మిక చట్టాలు పునరుద్ధరించాలని లేబర్ కోడ్ లుఎత్తివేయాలని,నూతన విత్తన చట్టం విద్యుత్ చట్టం రద్దు చేయాలని పాత పద్ధతిలోనే ఉపాది హమి పథకాన్ని చట్టాని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ అధ్యక్ష కార్యదర్శులుగా సునీత, సంధ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, సుజాత సులోచన రోజా కస్తూరి ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజాన్

## ఇతర శాఖల్లో పనిచేస్తున్న పాత వీఆర్వోలకు సర్వీసు కలపాలి

– పాత విఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరడి శాంతయ్య

కామారెడ్డి ,ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న పాత వీఆర్వోలకు గత సేవలను కలపాలని పాత వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరడి శాంతయ్య డిమాండ్ చేశారు. ఇటీవల పరీక్షల ద్వారా నియమించబడిన జేపీవోలకు సర్వీసు విలీనం చేసినట్లే పాత వీఆర్వోలకూ అదే విధానం అమలు చేయాలని కోరారు. పలువురు పాత వీఆర్వోలు ప్రస్తుతం వివిధ డిపార్ట్‌మెంట్లలో పని చేస్తున్నప్పటికీ, వారి పూర్వ సేవలను పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయిలో దీర్ఘకాలం సేవలందించిన అనుభవాన్ని గుర్తించి సీనియారిటీ, పదోన్నతులు, వేతన ప్రయోజనాల్లో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ తో పాటు ఇతర పార్టీల ప్రతిపక్ష నాయకులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు శాంతయ్య తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం వారు కోరారు.

## అంబారిపేట ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ జడ్పీటీసి తిరుమల్ గౌడ్



కామారెడ్డి, ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబారీపేటలోని రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో బుధవారం మాజీ జడ్పీటిసి తిరుమల్ గౌడ్ పాల్గొన్నారు. ఆయన అమ్మవారిని దర్శించుకొని, మొక్కుకున్నారు. ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరికీ ఉండాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ గౌడ్, సీతారాం మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మ హత్య

కొడిమ్యాల, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ప్రతినిధి).



కొడిమ్యాల మండలం ధమ్మయ్యపేట గ్రామానికి చెందిన బోయిని లక్ష్మి, రత్నాకర్ ముదిరాజ్‌ల కుమారుడు బోయిని సాయికుమార్ (22) అనే యువకుడు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు అలాగే సరైన ఉపాధి లేకపోవడం వల్ల జీవితంపై విసుగు చెంది సాయికుమార్ వాళ్ళ అమ్మమ్మ ఇంటి వెనుక ఉన్న చెక్క షెడ్‌కు ధోతితో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సాయికుమార్ తల్లి బోయిని లక్ష్మి కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా కొడిమ్యాల ఎస్ ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కుంటముక్కల లక్ష్మి నగేష్ కుమార్తె వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 25:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ టౌన్ నందిపహాడ్ టిఎన్ఆర్ గార్డెన్స్ నందు హౌసింగ్ బోర్డు కూ చెందిన కుంటముక్కల లక్ష్మి నగేష్ కుమార్తె వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వారి సతిమణి నల్లమోతు జయ మరియు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదిక పై నూతన వధూవరులను పుష్పగుచ్ఛం అందించి అభినందించిన భాస్కర్ రావు అక్షింతలు వేసి వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు. భాస్కర్ రావు కి కుంటముక్కల లక్ష్మి నగేష్ మరియు వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. వివాహానికి విచ్చేసిన పలువురు నాయకులు, స్థానిక ప్రజలతో భాస్కర్ రావు కాసేపు ముచ్చటించారు. ఈ శుభకార్యంలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కుంటముక్కల కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. వారి వెంట ధనావత్ చిట్టిబాబు నాయక్, వేలిచేటి రామకృష్ణ, తదితరులు ఉన్నారు..

# విలేకరి పై ఫోన్ బెదిరింపులు పత్రికా స్వేచ్ఛ పై మచ్చగా ఘటన

– చట్టపరమైన చర్యలకు మేడిపల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ డిమాండ్

మేడిపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23




విధి నిర్వహణలో ఉన్న పత్రికా విలేకరిపై ఫోన్ ద్వారా అసభ్య పదజాలంతో దూషించి, బెదిరింపులకు పాల్పడిన ఘటన మేడిపల్లి మండలంలో కలకలం రేపింది. ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు జరగడం పత్రికా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడిగా ప్రెస్ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. భీమారం మండలానికి చెందిన విలేకరి అందే అశోక్ తన విధి నిర్వహణలో భాగంగా స్థానిక సమస్యలు, ప్రజా ప్రయోజన అంశాలను సేకరించి ప్రచురిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మన్నెగూడెం గ్రామానికి చెందిన శంభోజి మహేందర్ ప్రస్తుతం విదేశాలలో నివసిస్తూ తనకు సంబంధించిన వార్త ప్రచురితం కాలేదనే ఆగ్రహంతో అశోక్‌కు ఫోన్ చేసి తీవ్ర అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది.

**పత్రికా స్వేచ్ఛకు విరుద్ధం**

భారత రాజ్యాంగం ప్రతీ వ్యక్తికి భావప్రకటన స్వేచ్ఛ కల్పించబడింది. అదే పత్రికా స్వేచ్ఛకు పునాది. వార్త ప్రచురణ అనేది సంపాదకీయ విధానం ఆధారంగా నిర్ణయించబడే విషయం. అది వ్యక్తిగత అభిరుచులకు లోబడి ఉండదు. ఒక వార్త ప్రచురితం కాలేదనే కారణంతో జర్నలిస్టును దూషించడం, బెదిరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, జర్నలిస్టులపై సామాజిక మాధ్యమాలు, ఫోన్ కాల్స్, ప్రత్యక్ష బెదిరింపుల ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదు, మీడియా వృత్తిపై ప్రభావం చూపించే ప్రమాదకర ధోరణి అని మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.

**పోలీసులకు ఫిర్యాదు**

ఈ ఘటనపై ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి కి ఫిర్యాదు అందజేశారు. విలేకరులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ విధులు నిర్వర్తించేందుకు భద్రత కల్పించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్ఐ ఘటనపై విచారణ జరిపి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాలలో ఉన్న వ్యక్తిపై చట్టబద్ధమైన మార్గాల్లో చర్యలు చేపట్టే అవకాశాలపై కూడా పరిశీలిస్తామని వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని, దాని స్వతంత్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్సార్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత

కామారెడ్డి, ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామ గ్రామం నుండి విద్యార్థులు జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో మంచి విజయాలు సాధిస్తున్నందునజనగామ వాసి వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పిల్లలు గెలిచిన ప్రతిసారి ప్రోత్సాహకాలు అందిస్తూ శాలువ తో సత్కరించి అలాగే పిల్లలను ఉత్తేజపరుస్తూ ఇచ్చిన మాట ప్రకారం మన పిల్లలకు ఎక్విప్మెంట్ కొరకు (కరాటే మ్యాట్స్, కిక్కింగ్ బ్యాట్స్ , పంచింగ్ బ్యాగ్స్, నుంచక్స్ , కిక్కింగ్ షిల్డ్స్, గ్లౌజెస్, షీన్గార్డ్స్, కిక్కింగ్ డమ్మి , ఈ లాంటి ఎన్నో రకాల ఎక్విప్మెంట్ లేదని తెలుసుకొని , ఉంటే మన జనగామ గ్రామ పిల్లలు ఇంక ముందుకు వెళుతూ ఎన్నో విజయాలు సాధిస్తారని ఆశిస్తూ ఈరోజు అక్షరాల లక్ష రూపాయలు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ , ఉప సర్పంచ్ పాత స్వామి , మాజీ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, జాతీయ మానవ హక్కుల కమిషన్ బిబిపేట అధ్యక్షుడు బోదాసు సాయికుమార్ చింతల రవి, బానాపూర్ స్వామి పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇంకా భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి జనగామ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

# ఆలయానికి హరీశ్ రావు రూ.లక్ష విరాళం

– అభయాంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షునికి అందజేత

నంగునూరు, ఫిబ్రవరి 25:(తెలంగాణ పత్రిక)



నంగునూరు అభయాంజనేయ దేవాలయ పునర్నిర్మాణానికి మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.లక్ష విరాళాన్ని అందించారు. ఈ మేరకు సిద్ధిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి నంగునూరు గ్రామ పెద్దల సమక్షంలో అభయాంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు మెతుకు హన్మంతరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ అభయాంజనేయ ప్రతిష్ఠా మహోత్సవాలను ఘనంగా నిర్వహించా లని ఆలయ కమిటీకి సూచించారు. అభయాంజనేయుడి ఆశీస్సులు జిల్లా ప్రజల పై ఉండాలని, ఆంజనేయుడి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు మెతుకు హన్మంత౯రెడ్డి మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య, నంగునూరు గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ఉపసర్పంచి కోల శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, సిరికొండ మణి, నంగునూరు పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, నాయకులు మంత్రి రాంరెడ్డి, చింతల కిష్టయ్య, ఉల్లి మల్లయ్య, దేవులపల్లి కనకయ్య, ఆకుబత్తిని రాము, తుపాకుల దుర్గేశం, దాసరి రవికుమార్, తుపాకుల నరేశ్, పెద్ది లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాడుపుతో కూడిన భారీ వర్షం

– విరిగిపడిన నాలుగు విద్యుత్ స్తంభాలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడెం మండల కేంద్రంలోని ఓటాయి గ్రామం లో బుధవారం కురిసిన భారీ వర్షం గాలి దుమారంతో బీభత్సం సృష్టించింది. దీంతో ఓటాయి సర్పంచ్ గట్టి రాములు ఇంటి దగ్గర నుండి ఎస్సీ కాలనికి వెళ్ళే రహదారికి సంబంధించిన, నాలుగు స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో పోటాయి గ్రామ ప్రజలు అందరూ భయ భ్రాంతులకు గురి అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టీ రాములు తక్షణమే స్పందించి వాటిని సందర్శించి, విషయం తెలుసుకొని పై అధికారులు దృష్టికి తీసుకు వెళ్లారు. విద్యుత్ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో విరిగిన స్తంభాల స్థానంలో, కొత్త స్తంభాలను పునరుద్ధరించాలని, ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టి రాములు, ప్రజలు కోరుతున్నారు.

## సిరిసిల్లలో సుమ, బుల్లి రాజు సందడి

– రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రముఖ యాంకర్ సుమ, చైల్డ్ ఆర్టిస్ట్ బుల్లి రాజు సందడి చేశారు. ఓ ప్రముఖ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వీరు, స్థానిక మహిళలు, పిల్లలతో సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా సుమ ఆటపట్టిస్తూ తనకు చీర కొనివ్వాలని అడగగా, బుల్లి రాజు ఏకంగా రూ. 25 వేల విలువైన చీర కొనిస్తానని చెప్పడంతో అక్కడి వారంతా ఆశ్చర్యపోయారు..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# దొంగలున్నారు తాళంచెవి జాగ్రత్త సుమా

**– సాంకేతిక ఆధారాలతో నిందితుడి అరెస్ట్**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25:**

ఇంటికి తాళం వేసి తాళం చెవిని అదే తలుపు పక్కన దాచితే ఏమవుతుందో జగద్గిరిగుట్ట ఎల్లమ్మబండలో జరిగిన ఘటన మరోసారి రుజువు చేసింది. కళ్లముందే కనిపించిన తాళం దొంగకు దారి చూపించగా, 14 తులాల బంగారం క్షణాల్లో మాయమైంది.దజగద్గిరిగుట్ట ఎల్లమ్మబండలో ఈ నెల 23న సాయంత్రం జరిగిన దొంగతనం స్థానికంగా కలకలం రేపింది. రేకపల్లి లక్ష్మి (63) సాయంత్రం 4:30 గంటలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా, తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచారు. ఇదే కాలనీలో నివసిస్తున్న పత్రో శంకర్ (36) ఈ విషయాన్ని గమనించాడు. బాధితురాలు వెళ్లిన వెంటనే తాళం తీసుకుని ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు, అల్మారా లాకర్ తెరిచి సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించాడు. సాయంత్రం 6 గంటలకు ఇంటికి తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు నగలు మిస్సయ్యాయని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు సాంకేతిక ఆధారాలతో వేగంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించిన అతని వద్ద నుంచి బంగారు హారం, నల్లపూసల గొలుసు,




మూడు పొరల గొలుసు, లాకెట్ గొలుసు, నాలుగు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన క్రైమ్ స్టాఫ్‌ను డీసీపీ ఆదేశాల మేరకు తగిన రివార్డుతో సత్కరించారు. పోలీసుల హెచ్చరిక: తాళం చెవులను డోర్ మ్యాట్ కింద, షూ ర్యాక్‌లో, కిటికీ దగ్గర లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు.

# ఈదురుగాడుపుతో కూడిన భారీ వర్షం

**– విరిగిపడిన నాలుగు విద్యుత్ స్తంభాలు**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడెం మండల కేంద్రంలోని ఓటాయి గ్రామం లో బుధవారం కురిసిన భారీ వర్షం గాలి దుమారంతో బీభత్సం సృష్టించింది. దీంతో ఓటాయి సర్పంచ్ గట్టి రాములు ఇంటి దగ్గర నుండి ఎస్సీ కాలనికి వెళ్ళే రహదారికి సంబంధించిన, నాలుగు స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో పోటాయి గ్రామ ప్రజలు అందరూ భయ భ్రాంతులకు గురి అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టీ రాములు తక్షణమే స్పందించి వాటిని సందర్శించి, విషయం తెలుసుకొని పై అధికారులు దృష్టికి తీసుకు వెళ్లారు. విద్యుత్ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో విరిగిన స్తంభాల స్థానంలో, కొత్త స్తంభాలను పునరుద్ధరించాలని, ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టి రాములు, ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్, మంచినీరు, పరిశుభ్రత అంశాలకు ప్రథమ ప్రాధాన్యత

**– బల్దియా పరిధిలోని ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు..**
**– ప్రతి కాలనీలో పచ్చదనం పారిశుధ్యానికి పెద్దపీట..**
**– ప్రతిరోజు సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు వీధి దీపాలు వెలగాల్సిందే..**
**– అనధికార హోర్డింగులు తక్షణమే తొలగించండి**
**– ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించండి..**
**– అమీన్పూర్, పటాన్చెరు బల్దియా సర్కిల్ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం..**

**పటాన్చెరు నియోజకవర్గ ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక**



నూతనంగా ఏర్పాటైన పటాన్చెరు మరియు అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీలో విద్యుత్, మంచి నీరు, పారిశుద్ధ్యం అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని.. ఇందుకు అనుగుణంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యటించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పటాన్చెరు, అమీన్పూర్ సర్కిల్ బల్దియా అధికారులు, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సర్కిల్ల పరిధిలో గల తెల్లాపూర్, ముత్తంగి, పటాన్చెరు, జెపి కాలనీ, అమీన్పూర్, బీరంగూడ, రామచంద్రాపురం, భారతి నగర్, బొల్లారం డివిజన్లో పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. రాబోయే వేసవి కాలానికి అనుగుణంగా రెండు సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీరు ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం స్వచ్ఛ జలాలు అందించేలా కొత్త పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన పక్షంలో నూతన సబ్స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పచ్చదనం పారిశుద్ధ్య అంశం పై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని.. సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి కాలనీలో తప్పనిసరిగా రోడ్లు శుభ్రపరచడంతో పాటు.. విధిగా చెత్తను సేకరించేలా చూడాలని కోరారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన హోర్డింగులను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించినప్పుడే నిజమైన ప్రజాపాలన అందించినట్లు అవుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులు సైతం కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ జిఎం శ్రీనివాస్, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, తహసిల్దార్లు వెంకటేష్, సరస్వతి, శానిటేషన్ డిఈ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ



**మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 25: (తెలంగాణ పత్రిక): –**

మాడుగుల పల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిత్యం వార్తా సేకరణలో నిరంతరం ప్రయాణించే జర్నలిస్టులు తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు. బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఎస్సై కృష్ణయ్య చొరవతో, సర్పంచులు అరూరి నరేష్, అండం రేణుక యాదయ్యల ఆర్థిక సహకారంతో వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ శాఖను, సహకరించిన సర్పంచులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

**– మరో రెండేళ్లు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా రెండోసారి నియమితులైన కే శ్రీనివాస్ రెడ్డిని టియూడబ్ల్యూజే – ఐజేయు మేడ్చల్ జిల్లా తరపున రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి హెచ్ యుజె అధ్యక్షుడు శిగా శంకర్ లు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీ రఘునందన్ రావుపై అనుచిత వాఖ్యలను ఖండిస్తున్నాం

**– బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్**

**మెదక్, ప్రతినిధి ఫిబ్రవరి25:(తెలంగాణ పత్రిక):**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘు నందన్ రావుపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బిజెపి కిసాన్ మౌర్చా జిల్లా అధ్యక్షులు బైడ్ల సత్యనారాయణ ముదిరాజ్ మండిపడ్డారు.బుధవారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలొ స్థానిక ఐబీ అతిధి గృహంలో మీడియా సమావేశంలొ మాట్లాడుతూ ఇస్నాపూర్ లొ ఎంపీ రఘునందన్ రావు బిఆర్ఎస్ పార్టీకి వేశారని బద్నామ్ చేస్తన్నారని ఆరోపించారు. నీలం మధు కావాలని ఎంపీ పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముక్తా భరత్ కు కట్టుబడి వున్నారన్నారు.కేవలం కాంగ్రెస్ వ్యతిరేకంగానే ఎంపీ,తన ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన స్పష్టం చేశారు.దీనిపై అనవసర రాద్ధాంతం. చేయడం శోచనీయమని, ఎంపీపై చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని ఆయన కొట్టిపారేశారు.ఓటు వేయడం వెనుక ఎటువంటి దురాలోచన లేదని,కేవలం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగానే ఆయన నిర్ణయం ఉందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక ఎంపీ తన విచక్షణ మేరకు వేసిన ఓటును తప్పుపట్టడం దురదృష్ట కరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బిజెపి పోరాడుతోందని,ఈక్రమంలో ఎంపీ నిర్ణయాన్ని వక్రీకరిస్తూ కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



ఇటువంటి చర్యలకు పాల్పడే వారు వాస్తవాలను గ్రహించాలని,ఎంపీ రఘు నందన్ రావు నిబద్ధతను శంకించడం తగదని హితవు పలికారు.ఇలాంటి కుట్రలను బగ్నం చేస్తురానిన్నరు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాగి రామలు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, బీజేపీ మెదక్ పట్టణ యూత్ అధ్యక్షులు భారత్ కుమార్, ఉప సర్పంచ్ నరేష్ ముదిరాజ్, వెంకట్ ముదిరాజ్,మల్లంపేట చంద్రయ్య, రామతీర్థం గోపాల్ ముదిరాజ్,గడమట్ పల్లి సాయి,మెదక్ మండల ఉప అధ్యక్షులు మధు ముదిరాజ్, గ్యాదరిబోయిన రాజు ముదిరాజ్,బీజేపీ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగిరింది.

**– పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ గా నుగ్గిళ్ల మల్లయ్య బాధ్యతలు స్వీకరణ.**
**– ప్రతీ కౌన్సిలర్ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి..**
**– పట్టణ ప్రగతికి కలిసి కట్టుగా పని చేయాలి..**
**– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక )**



పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య పదవి బాధ్యతలను స్వీకరించారు. తదుపరి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావు ని మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన 36వ వార్డు కౌన్సిలర్ ముస్కాన్ నాజ్ నయ్యర్ ని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.

**– 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక )**

గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై ఇ.వై టీం నిశాంత్, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ రాంరెడ్డి ,ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,డి. పి.ఓ. వీర బుచయ్య,గోదావరిఖని ఏ.సి. పి.రమేష్,ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.



## విద్యార్థులకు విద్యనే భవిషత్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి25:(తెలంగాణ పత్రిక):

పాపన్నపేట మండలం నాగసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య భవిష్యత్తు అని,పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కు గురువులకు మంచి పేరు తేవాలన్నారు.100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో మహా శివరాత్రి సందర్భంగా మూడు నెలల హుండీ లెక్కింపు...

తెలంగాణ పత్రిక బోధన మండలం. ఫిబ్రవరి 25..



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో మహాశివరాత్రి సందర్భంగా మూడు నెలలకు సంబంధించిన హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆలయంలోని హుండీలు లెక్కించగా మొత్తం 2,82,950రూపాయలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమం దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల పర్యవేక్షణలో పారదర్శకంగా చేపట్టారు. లెక్కింపు ప్రక్రియలో బోధన్ పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి రాములు, వీడీసీ అధ్యక్షులు గంగాధర్ పట్వారి, ఆలయ అర్చకులు గణేష్ శర్మ, మహేష్ పాటక్, సిబ్బంది సుధాకర్, చంద్రకళ, పుష్పతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి ఉద్యోగ అవకాశం కల్పించాలి

– ఓదెల నరేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక



వేములవాడ పట్టణానికి చెందిన నిరుపేద మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్, తనకు ఏదైనా డిపార్ట్మెంట్‌లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కన్నీరు మున్నీరు అవుతు న్నాడు. డిగ్రీ&ఐటిఐ వరకు చదువుకున్న నరేష్, ఇప్పటికే చాలా పోటీ పరీక్షలు రాసినా ఎనాడు విజయం దక్కలేదు. కుటుంబం ఇప్పుడు తనపై ఆధార పడి ఉందని, తన కుటుంబాన్ని పోషించడానికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నాడు. నరేష్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ& ఉన్నత అధికారుల చుట్టూ కళ్ళు అరిగే వరకు తిరుగుతున్నా, పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజాపాలన నుండి వచ్చిన దరఖాస్తులు, కలెక్టరేట్ లో ప్రతి డిపాట్మెంట్ లో దరఖాస్తులు, వేములవాడ రాజన్న దేవస్థానం నుండి వచ్చిన వందల దరఖాస్తులు ఇచ్చినా పట్టించుకోవడం లేదని నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.ఇకనైనా ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి, తన కుటుంబాన్ని పోషించుకోవడానికి మానవతా దృక్పథ్యంతో ఏదైనా ఉద్యోగం కల్పించాలని నరేష్ కోరుతున్నాడు.

## ఈదురుగాడుపులకు నేల వాలిన మొక్కజొన్న

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో ఈదురు గాడుకులతో కూడిన వర్షం రావడంతో, ఆ గ్రామానికి చెందిన శిరబోయిన వీరన్న అనే రైతు మూడు ఎకరాల మొక్కజొన్న పూర్తిగా నేలమట్టం అయ్యింది. ఈదురుగాలితో కూడిన వర్షంతో, కొత్తగూడ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో కొన్ని వందల ఎకరాల మొక్కజొన్న పంట తీవ్రస్థాయిలో పూర్తిగా నేలమట్టమై రైతులు కోలుకోలేని నష్టాలలో కూరుకు పోయారు. ముఖ్యంగా కొత్తపెల్లి గ్రామంలో అకాల వర్షంతో వందల ఎకరాలు నేలమట్టమై, రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. ఈ అకాల వర్షంతో మొక్కజొన్న పంటతో నష్టపోయిన రైతులందరికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని, కొత్తగూడ మండల కేంద్రంలోని పలు గ్రామాల రైతులు, ప్రభుత్వ వ్యవసాయ ఉన్నత అధికారులు నష్టపరిహారం కోసం సర్వేలను నిర్వహించి, నష్టపోయిన రైతులకు నష్టపరియాన్ని అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## సంగారెడ్డిలోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ సెంటర్‌లలో అవుట్ గోయింగ్ శిక్షణార్థుల కోసం ఆన్-ది-జాబ్ ట్రైనింగ్







– కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు

సంగారెడ్డి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ ఎన్. కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భముగా డైరెక్టర్ కాంతి వెస్లీ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలను ప్రారంభించిందని, ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఇంటర్‌ప్రెన్యూర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. పరిశ్రమల వాస్తవ పని పరిస్థితులపై అవగాహన కల్పించడం, ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాల మెరుగుదల ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను అప్గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటే స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఏ టి సి సెంటర్లు యువత ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 13 విభిన్న ట్రేడ్స్‌కు చెందిన 279 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు. పరిశ్రమల ప్రతినిధులతో విద్యార్థులు ప్రత్యక్షంగా చర్చించి తమ సందేహాలకు సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా పలు పరిశ్రమలు ఎంపిక చేసిన శిక్షణార్థులకు ఆఫర్ లెటర్లు అందజేశారు. ఎంపికైన వారికి రూ. 10,000 నుండి రూ. 15,500 వరకు స్టైపెండ్తో ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉప డైరెక్టర్ ఎస్. రాజా, ప్రభుత్వ ఐటీఐ సంగారెడ్డి ప్రిన్సిపాల్ డి. తిరుపతి రెడ్డి, ప్రభుత్వ ఐటీఐ పటాన్‌చెరు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, LET&F ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, ఏటీవో కలీమ్ బెగ్, టీవోలు మహేష్ రాఘవేంద్ర బిల్లా, ఈ.ఎస్. కళ్యాణి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో సంక్షేమ పథకాల గురించి సమీక్షించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి , ఫిబ్రవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోనిసమావేశ మందిరంలో బుధవారం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా : ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పురోగతి పి ఎం ఏ వై పనుల ప్రగతి అమృత్ పనుల అమలు స్థితి ఆస్తి పన్ను ,ఇతర పన్నుల వసూళ్లు విపత్తు నిర్వహణ చర్యలు ప్రకటన బోర్డుల ద్వారా ఆదాయం పెంపు ఏ బి సి సెంటర్ నిర్వహణ శానిటేషన్ వాహనాల అందుబాటు వినియోగం టీజీ, బి పాస్‌అమలు స్థితి, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా కార్యాచరణ ప్రణాళిక ప్లాంటేషన్ నిర్వహణ అక్రమ ఆక్రమణలపై చేపట్టిన చర్యలు, తదితర అంశాల పై సమగ్రంగా చర్చించి పురోగతిని సమీక్షించారు. మున్సిపల్ వార్డ్ అధికారులు, సిబ్బంది ప్రతీ రోజూ ఫీల్డ్ కు వెళ్లాలని, సంబంధిత పనుల పర్యవేక్షణ చేసి ఫోటో పంపాలని శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహించకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలు మంజూరు చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, అమృత్ పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఆస్తి పన్ను వసూళ్లలో శాతం పెంపు సాధించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, ప్రకటన బోర్డుల ద్వారా ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. శానిటేషన్, ప్లాంటేషన్ నిర్వహణ, అక్రమ ఆక్రమణల తొలగింపు వంటి అంశాలలో నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ప్రతి అంశంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

– జిల్లా కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామాలను జిల్లా కలెక్టర్ కె హైమావతి బుధవారం సందర్శించారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నం, గుడ్డు, ఆలుగడ్డ వంకాయ టమాటా కూరలను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆకుకూర పప్పు ఎందుకు చెయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం ప్రతి విద్యార్థికి సరిపోయే విధంగా వండించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. మెనూ పాటించ కుంటే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో కాసేపు పలకరించారు. మార్చి 14 నుండి జరగబోయే పరీక్షలకు అత్యంత పగడ్బందిగా సిద్ధం కావాలని సెలబస్ ఎక్కువ సార్లు రివిజన్ చెయ్యాలని తెలిపారు. సోషల్ పిరియడ్ కావున చరిత్ర గురించి బట్టి పట్టకుండా ఎలా గుర్తించుకోవాలో పలు సూచనలు చేశారు. పదవ తరగతి అనేది జీవితానికి ఒక పునాది వంటిదని ప్రతి ఒక్కరు మొదటి తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు. అనంతరం ప్రాంగణంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు.

రాఘవాపూర్ కేజీబీవిలో....

సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, గుడ్డు కూర, ఆలుగడ్డ టమాట కూరలను పరిశీలించారు. బిర్యానీ అన్నం నాణ్యత సరిగా లేదని బిర్యానీలో బిర్యానీ ఆకు లేకుండా ఎలా వండారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటలు నాణ్యతగ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు.స్టోర్ రూమ్ లో కూరగాయలను, వంట సరుకులను పరిశీలించారు. నాణ్యమైన సరుకులనే వాడాలని కాలం చెల్లిన పదార్థాలను వాడకూడదని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు చేసిన వంటకు రిజిస్టర్ రాసిన సరుకులకు అస్సలు పొంతనలేదని ఎస్ఓ పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ యాక్షన్ తీసుకోవాలని డిఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, వసతి విషయంలో రాజి పడవద్దని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యాలయంలో మరుగుదొడ్లు చుట్టుపక్కల ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచు కోవాలని, ప్రహరీగోడ పైన సోలార్ ఫినిషింగ్ ఉండే విధంగా చూసుకోవాలని ఎస్ఓ ను ఆదేశించారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక)




2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఎన్నికైన ధరణి మధుకర్, సల్ల రమ్య బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.

# అరవై డివిజన్ల అభివృద్దే మా ధ్యేయం

**- మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్**

**-54 వ డివిజన్‌లో ఘనంగా సన్మానం**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక )**




మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని 60 డివిజన్లో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ అన్నారు. మంగళవారం 54వ డివిజన్లోని పోచమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ముందుగా వార్డు ప్రజలు సల్ల రమ్య మహేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నేతృత్వంలో మునిసిపల్ కార్పొరేషన్ లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్పొరేషన్‌లో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కాగా స్థానికులు కొన్ని సమస్యలు విన్నవించారు. దీంతో 54 వ డివిజన్ లోని వినాయక ఆలయం నుండి గోపాలవాడ వరకు రోడ్ల పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా కార్పొరేషన్ లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చెపడతామన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి ని ప్రజలు గమనిస్తున్నారని, మరింత అభివృద్ధికి పాటుపడతారన్నారు. కార్పొరేషన్ లోని ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ లోని కార్యాలయం లో తమకు నేరుగా విన్నవించాలని కోరారు.కార్పొరేషన్ ఎన్నికల్లో మమ్ములను అందరించి, అభిమానించి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా సోమవారం రోజున హనుమాన్ ఆలయం వద్ద ఆలయ కమిటీ తో పాటు స్థానికులు సల్ల రమ్య మహేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాయకులు శ్రీనివాస్, తిరుపతి, ఆరిఫ్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్**

**సంగారెడ్డి ఫిబ్రవరి25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**




జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్దితో కృషి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్ ఏ ఈ ఓ లకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 3,750 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. కలెక్టరేట్ సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లతో ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 1,850 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు లాభాల పై రైతులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించి , లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా యూరియాకు ఎలాంటి కొరత లేదని సరిపడి యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలోగా చేయాలనీ సూచించారు. రైతు బీమా కు సంబంధించి క్లియర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వర్, గోద్రెజ్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ , ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు,ఏ.డి ఏలు, ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

**- అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):**



మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారుల తో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 82 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని 15358 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని, అవసరమైన మెడిసిన్స్ లో ఏఎన్ఎం ను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశ్నా పత్రాల స్టోరేజ్ కేంద్రాల వద్ద మరియు పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడపాలని, పరీక్ష నిర్వహణ సిబ్బందిని నియమించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి కుశాల్కర్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిఎం ఆర్టిసి భవభూతి, డిపిఆర్ఓ రవికుమార్, ఎలక్ట్రిసిటీ డిఈ శ్రీనాథ్, పోస్టల్ అధికారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లలో అశ్వారావుపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం





**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**- అభివృద్ధి పనులకు వేగం సీసీ రోడ్ల ప్రారంభాలు, శంకుస్థాపనలు**

**- మౌలిక సదుపాయాల విస్తరణతో అభివృద్ధి దిశగా అశ్వారావుపేట**

**అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక.**

రాబోయే మూడేళ్లలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జారె ఆది నారాయణ తెలిపారు. బుధవారం ఆయన అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ పలు గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినాయకపురం, ఆసుపాక, నందిపాడు, కోయరంగాపురం, గుమ్మడ పల్లి, బచ్చువారిగూడెం, నారాయణపురం, గాండ్లగూడెం, అనంతారం, మళ్ళాయి గూడెం, కేశప్పగూడెం, ఊట్లపల్లి, పాతనారవారిగూడెం, మద్దికొండ గ్రామ పంచాయతీలు అలాగే అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పూర్తయిన సీసీ రోడ్లను ఆయన అధికారికంగా ప్రారంభించారు.అదేవిధంగా కొత్తగా నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపనలు నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలోని స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు కూడా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్య, రహదారులు, తాగునీరు మరియు సంక్షేమ పథకాల సమర్థ అమలుతో అశ్వారావుపేటను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టేందుకు కృషి కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఏఈ అక్షిత, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సాల్మన్, ఏఈ సతీష్, అంగన్వాడీ అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఆచన్ పల్లిలో ఒకటో వార్డులో దోమల నివారణ కోసం మలతీ యాన్ ద్రవాన్ని పిచికారి చేయిస్తున్న. కౌన్సిలర్ లక్ష్మి రామ్మూర్తి..



**తెలంగాణ పత్రిక బోధన మండలం. ఫిబ్రవరి 25..**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి 1వ వార్డులో బుధవారం దోమల నివారణ కోసం మాలాతీయన్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాదవ్ కృష్ణ (మున్సిపల్ కమిషనర్), తూము పద్మ శరత్ రెడ్డి (మున్సిపల్ చైర్‌పర్సన్), లక్ష్మీ శ్రీరామ్మూర్తి (కౌన్సిలర్) మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలో పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బిజెపి మైనార్టీ మోర్చా నేతల ఆధ్వర్యంలో మేయర్ కోలగని శ్రీనివాస్ కు ఘన సన్మానం




**కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి25(తెలంగాణ పత్రిక)**

బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ నేతలు కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ బల్దియా ను బిజెపి కైవసం చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని , మేయర్ గా , కోలగని శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కోలగని శ్రీనివాస్ ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా నేతలు పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని మేయర్ ను కోరారు. ముఖ్యంగా మస్జిద్ పరిసర ప్రాంతాలు మరియు మైనారిటీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి సమీ పరవేజ్ రాష్ట్ర నాయకులు ఎండి తాజ్,ఎండి బషీరుద్దీన్, జిల్లా నాయకులు ఎండి సమీ సిద్దిక్ షాదాబ్ , ఎండి అపాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం ఫిబ్రవరి 25.**



బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో పెద్ద పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం పోచమ్మ విగ్రహ ఊరేగింపు, హోమము నిర్వహించిన అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో పాత పోచమ్మ విగ్రహం సిమెంటుతో చేసింది ఉండడంతో వాటి స్థానంలో కొత్త నూతన రాతి విగ్రహం ప్రతిష్ఠించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):**



ఇంటర్మీడియట్ -2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. బుదవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి పోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

## నిర్మల్ SP జానకి షర్మిల IPS గారి ఆదేశాల మేరకు రోడ్డు సేఫ్టీ పై అవగాహన.




నిర్మల్ రూరల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25

నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని రూరల్ ఎస్సై లింబాద్రి అన్నారు. బుధవారం మండలంలోని తల్వేద ఎక్స్ రోడ్ వద్ద ప్రధాన రహదారి పై వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు భద్రత విధానాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. నారి శక్తీ కూడ పాల్గొన్నారు.

## పొత్తూర్ లో ఢీకొన్న బస్సు కారు




ఇల్లంతకుంట, ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని పొత్తూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. గ్రామంలోని చర్చి సమీపంలో ఎదురెదురుగా వచ్చిన కాలేజీ బస్సు, బలెనో కారు ఢీకొన్నాయి. ప్రమాదంలో కారు తీవ్రంగా దెబ్బతింది.సిరిసిల్ల పట్టణానికి చెందిన రికమల్ల సంతోష్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి మానసాదేవి ఆలయానికి వెళ్తుండగా మార్గమధ్యం లో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో సంతోష్ కుమార్ అత్తకు స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారికి సహాయం అందించారు.కాలేజీ బస్సును రేపాక గ్రామానికి చెందిన హరీష్ నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## నేటి నుండి ఇటిక్యాలలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు...

రాయికల్ ఫిబ్రవరి 25(తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించుటకు ధర్మకర్తలు శ్రీ చెన్నమనేని విష్ణువర్ధన్, వంశీవర్ధన్ సారధ్యంలో ఏర్పాట్లు పూర్తయినట్లు అర్చకులు మరింగంటి రామకృష్ణాచార్యులు తెలిపారు.. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ 26వ తేదీ నుండి మార్చి 05వ తేది వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆయన అన్నారు..28వ తేదీ శనివారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, మహా అన్నదానం, మార్చి 4 బుధవారం రోజున స్వామివారి రథోత్సవం, జాతర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు తెలిపారు..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

– వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి




మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 25:(తెలంగాణ పత్రిక):–

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సర్పంచ్ సందీప్ కుమార్ లు పాల్గొని హెల్త్ క్యాంప్ ను ప్రారంభించరు. హెల్త్ క్యాంప్ కి విచ్చేసిన గ్రామస్థులకు మధ్యాహ్న భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడం వలన పేద ప్రజలకి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. హెల్త్ క్యాంపులు పేద మధ్య తరగతి వారికి ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని. హెల్త్ క్యాంప్ నిర్వహించి గ్రామస్థులకు వైద్య సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ వారిని, యశోద హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకట్ స్వామిని కలిసిన సదాశివపేట కౌన్సిలర్స్ బృందం

సదాశివపేట,ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్స్ బృందం జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామిని టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి గారి నేతృత్వములో మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైనటువంటి సదాశివపేట పురపాలక సంఘం మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిర్రు, 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు , శజ్జీ భాయ్, గోపి ప్రియాంక, వాజీద్, గారెల గౌరీదేవి తుల్జారామ్, లక్ష్మీ ప్రియ,కుతేజ ఫాతిమ, గౌసియా బేగం, కొత్త గొల్ల లావణ్య, పాతదొడ్డి అనిత, శంకర్ గౌడ్,దుబాయ్ వాజీద్, పట్లూరి రోజా, ఎరుకలనర్సింలు, బేగరి అరుణ్, ఆకుల నిఖిత కౌన్సిలర్స్ అందరూ కలిసి మంత్రి గారికి పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదములు తెలియ జేశారు. గెలిచిన కౌన్సిలర్స్ అందరికి జిల్లా మంత్రి వివేక్ గారు నూతన కౌన్సిలర్స్ అందరికి అల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పెండింగ్‌లో ఉన్న పనుల ఆమోదం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, స్ట్రీట్‌లైట్లు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలకు నిధులు కేటాయించాలని కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. అలాగే పేదల గృహ నిర్మాణ పథకాలు వేగవంతం చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. మంత్రి వివేక్ వెంకట్ స్వామి స్పందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని తెలిపారు. ప్రతిపాదించిన పనులను సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సదాశివపేటకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పసిపాప మృతికి కారణమైన అగ్రకుల ఉన్మాదులను కఠినంగా శిక్షించాలి

– రజక సంఘం మండల అధ్యక్షులు గుండారం మహేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25




నాగర్ కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా దైవ దర్శనానికి వెళ్లిన రజక (చాకలి)కుటుంబానికి చెందిన చంద్రకళ కుటుంబం పై దాడిలో పసిపాప మృతి చెందిన ఘటనను నిరసిస్తూ రజక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని కొవ్వొత్తులు వెలిగించి చిన్నారికి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే జరిగిన, ఈ దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసింది చాకలి (రజక) కుటుంబం పై ఆధిపత్య రెడ్డి కుల దౌర్జన్యం ప్రదర్శించి రెండు నెలల పసికందును చంపడం అమానుషం. క్రూరత్వానికి, కుల దురాహంకారాణి తీవ్రంగా ఖండించారు ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడిగా కాకుండా, మహిళల గౌరవం పై, దళిత, బీసీ సమాజం పై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూడాలని వారు అన్నారు. ఏమాత్రం జవాబుదారీతనం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ, నిందితులు ఉద్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఇతర అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్న దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ దగ్గర డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలం తో దూషించడం, ఆమెను, ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఒక తల్లి కళ్లముందే రెండు నెలల పసికందును హత్య చేయడం మానవత్వానికకే మచ్చ, అత్యంత క్రూరత్వం ఈ ఘటన జరిగి ఆరు రోజులు గడిచినా కూడా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరం. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి మహిళల పై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలు ఇస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కుల నిర్మూలనకు పోరాడాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు గుండారం మహేష్ పట్టణ అధ్యక్షులు గూడెపు బాల బుదయ ఉపాధ్యక్షులు ధీటి నరసింహులు కోశాధికారి కర్రోళ్ల రమేష్ బద్రి రాంబాబు అశోక్ మల్లయ్య రాములు నరసయ్య లచ్చయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ బిజెపి మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ ఎమ్మార్పీఎస్ యువజన అధ్యక్షులు ఇరిగి పరశు రాములు ఆదర్శ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ యాదవ్ నాయకులు దోసల ఉపేంద్ర దోశల శంకర్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదలు దూరం జిల్లా ఎస్పీ






– డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

– వాహనదారులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 25:(తెలంగాణ పత్రిక):–

ఈరోజు మాడుగులపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎర్రివే అలివే రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ 2026 మరియు ఉచిత వైద్య శిబిరం లో భాగంగా మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం సీఐ పి ఎన్ డి ప్రసాద్ పర్యవేక్షణలో ఎస్సై కృష్ణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్పీ శరత్చంద్ర పవర్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు ప్రజలకు అన్ని ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలను గురించి స్పష్టంగా వివరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించటం వలన ప్రాణా నష్టం జరగకుండా చూసుకోవచ్చు అని అన్నారు. మరియు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు ప్రతి పౌరుడి భద్రతను నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యతను గురించి పూర్తి అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని వారు సూచించారు. అనంతరం ఆక్సిడెంట్ వల్ల మరణించిన బాధితుల కుటుంబాలను పరామర్శించి నారు. & గ్రామ రోడ్డు భద్రతా కమిటీ సభ్యులతో రోడ్డు ప్రమాదాల నివారణ కై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంభాషించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరన్ని ఏర్పాటుచేసి వారి యొక్క ఆరోగ్య పరీక్షలు చేసి కంటి వైద్యుల చేత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు వారి కనుచూపులు ఆరోగ్యం నిలకడగా ఉండాలని లేని పక్షంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఎప్పటి కప్పుడు ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని వారికి సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో వంశీధర్ ఎమ్మార్వో సరోజ పావని పోలీస్ సిబ్బంది గ్రామ సర్పంచ్ ఆరూరు నరేష్ లారీ డ్రైవర్లు వాహనదారులు పాల్గొనడం జరిగింది.

## బీభత్సమైన గాలివానకు నేలమట్టమైన మొక్కజొన్న మిర్చి పంట



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):




మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని దామరవంచ గ్రామంలో, బుధవారం రోజున సాయంత్రం భీభత్సమైన గాలివానకు, కొన్ని వందల ఎకరాల మొక్కజొన్న, వందల ఎకరాల మిర్చి పంటలు నేలమట్టమ య్యాయి. ఆరుగాలం కష్టపడ్డా రైతుకి ఆఖరికి కన్నీళ్లు మాత్రమే మిగిల్చింది. లక్షల కొద్ది పెట్టుబడి పెట్టి, వ్యవసాయం మీద ఆధారపడుతున్న రైతులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో విలవిలలాడు తున్నారు. దామర వంచ రైతు మాజీ ఎంపీటీసీ స్వాతి రవి నాయక్ మాట్లాడుతూ నా నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట అదేవిధంగా ఎకరం మిర్చి పంట నేలమట్టం అయ్యాయని తెలిపారు. అలాగే చాలా మంది రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న రైతులకు, ఈ అకాల వర్షం చివరికి కన్నీళ్లను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అకాల వర్షానికి నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం స్పందించి వెంటనే పంటసాయం చేసి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక:

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి భూపాలపల్లి నియోజక వర్గంలో బుధవారం జరిగిన పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగొండ మండలం రేపాకపల్లి వాస్తవ్యులు కట్కూరి రేవతిరమేష్ కుమార్తె వివాహ వేడుకల్లో, మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు గాజుల రాజయ్య మంజుల కుమార్తె వివాహ వేడుకలో, అలాగే భూపాలపల్లి మండలం గుడాడు పల్లి గ్రామ వాస్తవ్యులు సట్ల రాజేశ్వరిసారయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే భూపాలపల్లి మున్సిపాలిటీ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుదారి మమతరాయమల్లు కుమారుడి వివాహ వేడుకలో, చిట్యాల మండలం దూత్‌పల్లి మాజీ సర్పంచ్ పులి వెంకటేష్ సులోచన కుమార్తె వివాహ వేడుకల్లో మరియు చిట్యాల మండలం జడలపేట గ్రామ వాస్తవ్యులు కాట్రేవుల శాంతమ్మ - ఐలుకొమురు కుమార్తె అలాగే చిట్యాల మండలం జుక్కల్ వాస్తవ్యులు కసిరెడ్డి విజయలక్ష్మి మల్లారెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు



హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భూపాలపల్లి మండలం కమలాపురం గ్రామ వాస్తవ్యులు పెద్దబోయిన ఉమాదేవిడా. సమ్మయ్య మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో మరియు బాంబులగడ్డ వాస్తవ్యులు బూడిద రాజు మనుమరాల కర్ణవేధన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# వెంకటాపురం మండలంలో వలస కూలీల కష్టాలు బహిర్గతం

- అనారోగ్యానికి గురైన సహచరుడిని కర్రకు జోల కట్టి రెండు కిలోమీటర్లు మోసుకెళ్లిన కూలీలు

వెంకటాపురం, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25:

మండల పరిధిలోని మిర్చి లంకల వద్ద కూలి పనుల కోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి వలసగా వచ్చిన కూలీల దయనీయ పరిస్థితులు మరోసారి వెలుగులోకి వచ్చాయి. కూలి పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చిన ఓ వలస కార్మికుడు ఆకస్మికంగా తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురయ్యాడు. పరిస్థితి విషమించడంతో అతను నడవలేని స్థితికి చేరుకోవడంతో పాటు, సమీపంలో తక్షణ వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో అతనితో కలిసి పని చేస్తున్న సహచర కూలీలు మానవత్వంతో స్పందించారు. వెంటనే అందుబాటులో ఉన్న ఒక కర్రకు జోల కట్టి, అనారోగ్యానికి గురైన కూలీని సుమారు రెండు కిలోమీటర్ల దూరం పాటు మోసుకుంటూ వెంకటాపురం మండల కేంద్రంలోని బస్ స్టేషన్ వరకు తీసుకొచ్చారు. అక్కడి నుండి 108 అంబులెన్స్ సాయంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. వలస కూలీలకు ప్రాథమిక వైద్య సదుపాయాలు, అత్యవసర చికిత్స అందించే ఏర్పాట్లు లేకపోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల కోసం దూర ప్రాంతాల నుండి వచ్చిన కూలీలు అనారోగ్యానికి గురైన సమయంలో తక్షణ వైద్య సహాయం అందక ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూలీల



భద్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వలస కూలీల కోసం తక్షణ వైద్య శిబిరాలు, మొబైల్ హెల్త్ సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సామాజిక వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. వ్యవసాయ సీజన్ సమయంలో పెద్ద ఎత్తున వలస కూలీలు చేరుకునే ప్రాంతాల్లో కనీస వైద్య వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రామోజీ ఫిలిం సిటీ లో ఏరీష్ ఆగ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవ్

- రబీ పంటల ఉత్పధకతను పెంచడం ప్రధాన ఉద్దేశం
- సి ఎం డి డాక్టర్ రాహుల్ మిర్చాందాని

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక.

రామోజీ ఫిలిం సిటీ లో ఎరిస్ ఆ గ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీలో గురువారం రామోజీ ఫిలిం సిటీ లో ఆగ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఎం డి డాక్టర్ రాహుల్ మిర్చాందాని మాట్లాడుతూ ఎరిస్ ఆగ్రో నిర్వహించిన రబీ ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవ్ 2026 కార్యక్రమం ఎంతో ఘనం గా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రబి పంటల ఉత్పాదకతను పెంచడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన వ్యవసాయం ఆక్వారంగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నూతన ఉత్పాదకాలైన ఆగ్రోమిన్ మ్యాక్స్ హెచ్ డి, ఎరిస్ ప్రో లిక్విడ్, ఏరిష్ ట్రిలియాన్,ఏరీస్ సిలిక, ఏరియల్ మల్టీప్రో, ఎరిశౌర్య ప్లస్ బ్యాటరీ, ఫెర్టిలైజర్ బ్రాడ్ మాస్టర్, వేర్ ఇస్ సాయిల్ టెస్ట్ కిట్, నేడు ఆవిష్కరించబడ్డాయి అని తెలిపారు.సీఎం డి. డాక్టర్ రాహుల్ మిర్చందాని తెలిపారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ సంస్థ రైతుల అభివృద్ధి కోసం, నూతన



ఉత్పత్తిలు, నూతన టెక్నాలజీ, అందించడంలో తన సమర్థత మరోమారు వెల్లడించింది అన్నారు. ఈ కొత్త ఉత్పత్తులు రవి సీజన్ లో పోషక లోపాలు నివారించి అత్యధిక దిగుబడు లు సాధించేందుకు సహాయపడతాయని, సంస్థ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ జయప్రదీప్ సుబ్రహ్మణ్యన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి అవదాని, టీ నాగేశ్వరరావు, ఎన్ రత్తయ్య, డీలర్లు, ఏరీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉగాది కానుకగా ఇందిరమ్మ ఇళ్లు.. హైదరాబాద్ వాసుల కోసం సర్కార్ ప్రత్యేక ప్రణాళిక

- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు ఏర్పాట్లు
- ఉగాదిలోగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించాలని లక్ష్యం
- సొంత స్థలం ఉన్న పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం
- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 3 లక్షల ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వం

ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక.

హైదరాబాద్ నగరంలోని నిరుపేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోనూ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఉగాది పండగలోపు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్ల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే చేపట్టి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేశారు.

**సొంత స్థలం ఉన్నవారికి తొలి ప్రాధాన్యం**

ప్రస్తుతం సొంత స్థలం ఉండి కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు నిర్మించుకోలేని పేదలకు తొలి విడతలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వీరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుంది. గ్రేటర్ పరిధిలో సుమారు 12 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రాథమిక పరిశీలనలో 18 వేల మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే, ఈ జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, వారం రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయాలని భావిస్తున్నారు. ఆదాయ పరిమితి, భూ యాజమాన్య పత్రాలు, కుటుంబ పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

**బహుళ ప్రణాళికలతో ముందుకు**

మురికివాడల్లో నివసించే వారి కోసం “ఇందిరమ్మ మోడల్ కాలనీలు“



నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. నగరానికి దూరంగా ఇళ్లు కేటాయిస్తే వారి జీవనోపాధి దెబ్బతింటుందనే ఉద్దేశంతో, వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే 5 నుంచి 10 అంతస్తుల భవనాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి అవసరమైన స్థల సేకరణపై మంత్రులు ఇటీవల అధికారులతో చర్చించారు. వీటితో పాటు, నగరంలో ఇప్పటికే సిద్ధంగా ఉన్న 28 వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను కూడా పేదలకు కేటాయించాలని నిర్ణయించారు. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా జోరుగా పనులు**

ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు వేగంగా సాగుతోంది. ప్రభుత్వం ఇప్పటివరకు 3లక్షల ఇళ్లను మంజూరు చేయగా, వారిలో 2.50 లక్షల మంది లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించారు. వచ్చే నెలాఖరు నాటికి లక్ష ఇళ్లను పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు

- భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక:



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు బుధవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు ఇంతకాలం కష్టపడి చేసిన సాధన, పట్టుదల, నిబద్ధత మిమ్మల్ని విజయ తీరాల వైపు నడిపించాలి‘ అని ఆకాంక్షించారు. ఎలాంటి భయాందోళనలకు, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని కోరారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షా హాలులో అడుగుపెట్టాలని, సమయాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించి తమ కలలను సాకారం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములయ్యే విద్యార్థినీ, విద్యార్థులందరికీ బంగారు భవిష్యత్తు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# 25వ వార్షికోత్సవ వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో పెంతల బాల్రెడ్డి-పద్మల 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెంతల బాల్రెడ్డి నివాసంలో అభిమానులు దంపతులకు సాల్వకప్పి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుముల భాస్కర్ టీం మరియు గ్రామ ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ తనిఖీలలో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి సస్పెన్షన్.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక )



ఏసీబీ తనిఖీల్లో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే.అలివేణి ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరుగుతున్న అవకతవకల గురించి సమాచారం అందుకున్న ఏసీబీ శాఖ ఫిబ్రవరి 24న ఆకస్మిక తనిఖీలు నిర్వహించిందని, ఆ తనీఖీలలో పట్టుబడిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే.అలీవేణి ను సస్పెండ్ చేస్తున్నామని, మండల వ్యవసాయ అధికారి పై క్రమశిక్షణ చర్యలు విచారణ ముగిసే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని ఉత్తర్వులలో కలెక్టర్ పేర్కొన్నారు.

# సర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య

- బాలికల వసతి గృహంలో బలవన్మరణం
- మృతురాలిది వనపర్తి జిల్లా



ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక.

రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ బాసర ట్రిపుల్ ఐటీలో మరో విషాదం చోటుచేసుకుంది. ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆర్. వసంత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. బాలికల వసతి గృహంలో ఆమె బలవన్మరణానికి పాల్పడినట్టు అధికారులు తెలిపారు. మృతురాలి స్వస్థలం వనపర్తి జిల్లాగా గుర్తించారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న ట్రిపుల్ ఐటీ సిబ్బంది, విద్యార్థిని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని హుటాహుటిన బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే, ఈ ప్రక్రియను అధికారులు గోప్యంగా నిర్వహించడం గమనార్హం. వసంత ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఆమె వ్యక్తిగత కారణాలతో ఈ తీవ్ర నిర్ణయం తీసుకుందా? లేక ఇతర ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టే అవకాశం ఉంది. బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలు తరచూ జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.